ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

శుక్రవారం 18 జులై 2025



ముగిసిన ఐసెట్

19న ఫలితాల విడుదల.. 21న కౌన్సెలింగ్

తిరుపతి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ధర్మవరం వరకు పొడిగింపు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో.. నేడు సీఎం చంద్రబాబు పర్యటన

● ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

8

నల్లబర్లీ కొనుగోళ్లకు.. అదనపు సెంటర్ల పరిశీలన

ఎయిమ్స్‌లో ఉద్యోగాలంటూ వసూళ్లు.. అరెస్టు

6

ఉద్యోగులతో చెడుగుడు

గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులతో ఉన్నతాధి కారులు చెడుగుడు ఆడుకుంటున్నారు. బదిలీ ప్రక్రియ పూర్తై పదిరోజులు అవుతున్నా అధికారుల నిర్వాకంతో ఇప్పటికీ పలువురు ఉద్యోగులు త్రిశంకుస్వ ర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీల్లోని వార్డు సచివాల యాల్లో పనిచేసే ఉద్యోగుల విషయంలో ఉన్నతాధికారులు కటువుగా వ్యవహ రిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం కిందటి నెల నిషేధాన్ని ఎత్తివేసింది. ఒకే సచివాలయంలో ఐదేళ్లపాటు పనిచేసిన ఉద్యోగులకు స్థానచలనం కల్పించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 15 నుంచి 30 వరకూ బదిలీ ప్రక్రియ జరిగింది. బదిలీ అయిన ఉద్యోగులు జూలై 10వ తేదీకల్లా కొత్తగా వచ్చిన ప్రాంతాలకు వెళ్లిపోవాలి. అయితే జిల్లాలోని పలు వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ఇప్పటికీ పూర్తి కాలేదు. జూన్ నెలాఖరునాటికే చాలా మంది ఉద్యోగులకు బదిలీ ఆదేశాలు అందాయి. అయినా వారు ఇప్పటికీ కొత్త ప్రాంతానికి వెళ్లలేకపోతున్నారు. సదరు కార్పొరేషన్, మున్సిపాలిటీల్లోని అధికారులు వారికి రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వకపోవడమే అందుకు కారణంగా తెలుస్తోంది. అధికారుల నిర్వాకం కారణంగా ప్రస్తుతం ఉన్న పోస్టులో వేరే ఉద్యోగులు వచ్చేశారు. వీరికి వచ్చిన పోస్టుకు వెళ్లడానికి వీరికి ఇక్కడ రిలీవింగ్ ఆర్డర్స్ లేవు. దీంతో ఉద్యోగులు లబోదిబోమంటున్నారు.

బదిలీ ఆదేశాలున్నా రిలీవింగ్ ఇవ్వకుండా ఇబ్బందులు

అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

ప్రక్రియ పూర్తై వారం దాటినా ఇప్పటికీ త్రిశంకుస్వర్గంలో పలువురు



తన బాధ్యతలు వేరే ఉద్యోగికి అప్పగిస్తూ ఇచ్చిన చార్జ్ లిస్ట్

మంగళగిరి రచ్చకెక్కిన వ్యవహారం

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బదిలీ అయిన పలువురు సచివాలయ ఉద్యోగులకు కార్పొరేషన్ కార్యాలయం రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వలేదు. శానిటేషన్ సెక్రటరి, వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీలను యథాస్థానా ల్లో ఒత్తిడి తేవడంతో వారంతా ఆందోళనకు దిగారు. దీంతో అప్పటికప్పుడు పలువురికి రిలీవింగ్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇంకా రిలీవింగ్ ఆర్డర్లు పొంద కుండా పలువురు ఉద్యోగులు కమిషనర్ కార్యాల యం వద్దే పడిగాపులు పడుతున్నారు. పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ స్థాయిలో జరిగిన బదిలీ లను సైతం స్థానిక అధికారులు తొక్కిపెడుతుం డడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు రివైజ్డ్ ట్రాన్సఫర్ ఆర్డర్స్ తీసుకువస్తాం.. అప్పటి వరకూ వెయిటింగ్‌లో ఉండమని ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ క్రమంలో స్థానిక కూటమి నేతల ఇళ్ల చుట్టూ తిరుగుతూ తమకు న్యాయం చేయమని బాధితులు వేడుకుంటున్నారు.

వసతి.. దయనీయం

సంక్షేమం సమస్యల మయం

❖ అరకొర వసతులతో విద్యార్థుల ఇక్కట్లు

❖ ఉమ్మడి గుంటూరు జిల్లాలో అద్దె భవనాల్లోనే సగం హాస్టళ్లు

❖ ప్రభుత్వ వసతిగృహాల్లోని సమస్యలపై హైకోర్టు ఆగ్రహం

గుంటూరు(విద్య), జూలై 17 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువు కుంటున్న విద్యార్థులకు సంరక్షణతో కూడిన ఆశ్రయం ఇవ్వాల్సిన సంక్షేమ వసతిగృహాలు దా రుణంగా ఉంటున్నాయి. కనీస సౌకర్యాలు లేని శిథి ల భవనాల్లో.. అపరిశుభ్ర వాతావరణంలో వి ద్యార్థులు వసతి పొందాల్సి వస్తోంది. గుంటూ రు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల కేం ద్రాల్లో ఉన్న హాస్టళ్లు సమస్యల వలయంలో ఉ న్నాయి. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో జిల్లా న్యాయసేవాధికార సంస్థలు పలు హాస్టళ్లను సం దర్శించి అక్కడ నెలకొన్న సమస్యలు, విద్యా ర్థు ల అవస్థలపై నివేదిక సమర్పించాయి. ఈ పరి స్థితుల్లో హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు, విద్యా ర్థుల అవస్థలు తీర్చడంపై పాలకులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డి మాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏటా రూ. కోట్లు వెచ్చిస్తున్నా సంక్షేమ వసతిగృహాల్లో పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఎస్సీ, ఎ స్టీ, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 70కి పైగా హాస్టళ్లలో పదివేల మందికి పైగా విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. వీటిలో సగం అద్దె భవనాల్లోనే ఉన్నాయి. గుంటూ రు సహా తెనాలి, వినుకొండ, బాపట్ల, మం గళగిరి, మాచర్ల, సత్తెనపల్లి

(మిగతా 6లో)

ఇదేమి వసతి..

హాస్టళ్లలో విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం అందడం లేదు. బెడ్లు, బెడ్ షీట్లు, దిండ్లు కూడా లేవు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, బాత్ రూమ్‌లు లేవు. చాలాచోట్ల హాస్టల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రభుత్వ వసతి గృహాల్లో కంటే పిల్లలు తల్లిదండ్రులు వద్ద ఉండడమే మేలు.

-హైకోర్టు ధర్మాసనం



గుంటూరులో ఏఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న హాస్టల్



రాష్ట్రపతి ముర్ము నుంచి అవార్డు అందుకుంటున్న మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మేయర్ రవీంద్ర

గుంటూరుకు.. సూపర్ స్వచ్ఛ అవార్డు

ఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము నుంచి అందుకున్న మేయర్ రవీంద్ర

జాతీయస్థాయి అవార్డు లభించడం ఆనందమన్న మేయర్, కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ అవార్డును గుంటూరు నగరపాలక సంస్థ అందుకుంది. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి మేయర్ కోవెలమూడి రవీంద్ర ఈ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం దేశంలోని నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటిస్తుంది. స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు నిండిన సందర్భంగా గతంలో ర్యాంక్‌లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్‌లుగా ప్రకటించింది. వాటిలో 3 నుంచి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నిలిచి అవార్డు అందుకుంది.

క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కోసం కృషి

దేశంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. అవార్డు దక్కిన స్ఫూర్తితో నగరంలో తడి, పొడి వ్యర్థాలను పక్కాగా సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తామన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా పారిశుధ్యంపై బహుళ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నగరాన్ని చెత్త, ప్లాస్టిక్ రహితంగా మారుస్తామన్నారు.

జీవో 36 ప్రకారం

జీతాలు పెంచాలి

◆ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ధర్నాలో ఉమామహేశ్వరరావు

తాడేపల్లి(కొలనుకొండ), జూలై 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు కొలనుకొండ జాతీయ రహదారిపై రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏడాదిగా ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 11 వేల సంతకాలతో, 7 వేల పోస్టుకార్డుల వినతులతో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్మికుల ధర్నాతో కార్యాలయం వద్ద పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు.



మాట్లాడుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

కార్మికులతో చర్చలు

ధర్నా చేస్తున్న కార్మికులతో పట్టణాభివృద్ధి పురపాలక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరామయ్య, జాయింట్ డైరెక్టర్ మూర్తి చర్చించారు. కార్మికుల శ్రమ వల్ల స్వచ్ఛ అవార్డు వచ్చిందని, ఇందుకోసం అధికారులు ఢిల్లీ వెళ్లారని, ఒకటి రెండు రోజుల్లో జీతాల పెంపుదల ప్రకటన రావచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కన్వీనర్ ముత్యాలరావు, కో కన్వీనర్ ఎస్ జ్యోతిబసు, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన జాన్‌బాబు, శ్రీనివాసరావు, సిలార్, నాగేంద్ర, నాగరాజు, వేణు వెంకటరావు, తాడేపల్లి సీపీఐ నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, రాజధాని డివిజన్ సీఐటీయూ నాయకులు ఎం రవి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పల్లె కృష్ణ, ఎస్ఎస్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కటింగ్ ధరలపై నిరసన

● అధికారుల నిర్ణయంపై లబోదిబో ● అమ్మకాలు నిలిపేసిన రైతులు, డ్వాక్రా మహిళలు

గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో విక్రయించాల్సిన కూరగాయాల ధరల పట్టికపై వివాదం నెలకొన్నది. తాము సేకరిస్తోన్న ధర కంటే తగ్గించి అమ్మాలని మార్కెటింగ్ శాఖ ఆదేశాలు జారీ చేస్తున్నదని, తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు, డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. గురువారం ఉదయం జిల్లాలోని పలు రైతుబజార్లలో రైతులు, డ్వాక్రా మహిళలు విక్రయాలను నిలిపేశారు. తమకు గిట్టుబాటు ధరలను పట్టికలో చేర్చకపోతే శుక్రవారం నుంచి నిరవధికంగా విక్రయాలు నిలిపేస్తామని హెచ్చరించారు. దీంతో కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులు ఖాళీగానే వెనుదిరగాల్సి వచ్చింది. గుంటూరులోని మూడు రైతుబజార్లు ప్రజల నుంచి ఆదరణ పొందుతున్నాయి. పీవీకే నాయుడు మార్కెట్, ఇతర మాల్స్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉండటంతో ఎక్కువమంది వినియోగదారులు చుట్టుగుంట, కృష్ణనగర్, పాతబస్టాండ్ రైతుబజార్లలో కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. అయితే కొద్ది రోజుల నుంచి మార్కెటింగ్ శాఖ కూరగాయల ధరలను గణనీయంగా తగ్గించేసింది. బెండకాయలను కేజీ రూ.16, దొండకాయలు రూ.24, బీరకాయలు రూ.24కు విక్రయించాలని బోర్డులు పెట్టింది. టమాటాలు కూడా కేజీ రూ.31 కే విక్రయించాలని ఆదేశించింది. బహిరంగ మార్కెట్లలో ధరలు రెట్టింపుగా ఉన్నాయి. అయినా తగ్గించి విక్రయించాలని అధికారులు రైతుబజార్లలోని విక్రయదారులను ఆదేశించారు. ఈ ధరలతో నష్టపోతున్నామని రైతులు, డ్వాక్రా మహిళలు వాపోతున్నా అధికారులు పట్టించుకోలేదు. టమాటల బాక్సులో రెండు కేజీలకు పైగా మెతకలుంటాయని, వాటిని పారబోయాల్సిందేనని ఆ నష్టం భర్తీ ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అలానే ముదురు బీరకాయలు, బెండకాయలు, పండు దొండకాయలు ఉంటాయని చెప్పారు. వీటి వల్ల తాము ఒకపక్క నష్టపోతుంటే మరోవైపు మార్కెటింగ్ అధికారులు గణనీయంగా ధరలు తగ్గించడంతో రోజుకు రూ.500 వరకు నష్టం వస్తున్నదని వాపోతున్నారు.



చుట్టుగుంట రైతుబజారులో కూరగాయల విక్రయాలు నిలిపేసిన రైతులు, డ్వాక్రా మహిళలు

రూ.13 కోట్ల ఎరువులు, పురుగు మందుల సీజ్

సిఫార్సులు వచ్చినా పట్టించుకోని విజిలెన్స్ అధికారులు

గుంటూరు సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ డైరెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు జిల్లా లోని పలు ప్రాంతాల్లో ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఒక్కో షాపులో మూడు గంటలకు తగ్గకుండా తనిఖీలు నిర్వహిస్తూ నిల్వలు, విక్రయాలతో పాటు అనుమతులను సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ఈ నెల 14 నుంచి తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో రికార్డుల నిర్వహణలో తేడాలు గుర్తించి ఇప్పటి వరకు సుమారు రూ.13 కోట్ల విలువ చేసే విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. తనిఖీల్లో దొరికిన వ్యాపారులు పెద్దస్థాయిలోని వ్యక్తులతో సిఫార్సు చేయించినా అధికారులు ససేమిరా అంటున్నారు. గురువారం కూడా తెనాలి, ప్రత్తిపాడు మండలాల్లో తనిఖీలు చేపట్టి 8 దుకాణాల్లో రూ.57.11 లక్షల విలువైన 318.67 టన్నుల ఎరువులను, 11 దుకాణాల్లో రూ.19.83 లక్షల విలువ చేసే 6630 లీటర్ల పురుగు మందులు, 5 దుకాణాల్లో రూ.8.58 లక్షల విలువైన 1278 మెట్రిక్ టన్నుల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు. ఈ తనిఖీల్లో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల ఏడీఏలు మురళీకృష్ణ, సునీల్, విజిలెన్స్ సీ ఐలు కె.వెంకటేశ్వర్లు, సి.హెచ్. రవిబాబు, ఏవో సునీల్ కుమార్, గుంటూరు రూరల్ వ్యవసాయ అధికారి బుల్లా కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రత్తిపాడులోని పురుగుమందుల దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఏఎంసీ ఛైర్మన్ల నియాకం

●టీడీపీ, జనసేన నేతలకు పదవులు

●పొన్నూరుకి పఠాన్ రిజ్వానా, ఫిరంగిపురానికి కేశవరావు



పఠాన్ రిజ్వానా



తడవర్తి కేశవరావు

పొన్నూరుటౌన్, ఫిరంగిపురం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను గురువారం కూటమి ప్రభు త్వం ప్రకటించింది. ఇందులో గుంటూరు జిల్లాకు సంబంధించి పొన్నూరు, ఫిరంగిపురంలకు చోటుదక్కింది. జిల్లాలోని రెండు పదవుల్లో ఒకటి టీడీపీ, రెండోది జనసేన నాయకులకు కేటాయించారు. పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పొన్నూరుకి చెందిన పఠాన్ రిజ్వానాను నియమించారు. రిజ్వానా కుటుంబం టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. ఆమె భర్త పొన్నూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్. వీరి కుటుంబం గతంలో మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్యచౌదరితో ప్రస్తుతం ఆయన తనయుడు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌తో కొనసాగుతున్నారు. పార్టీ వీరవిధేయ కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ దక్కడం, తొలిసారిగా ముస్లింలకు కట్టబెట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.

● ఫిరంగిపురం మండలం రేపూడిలోని మార్కెటింగ్ యార్డు చైర్మన్‌గా తడవర్తి కేశవరావు నియమితులయ్యారు. మండలంలోని యర్రగుంట్లపాడు సర్పంచ్‌గా కేశవరావు ఉన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిగా కూడా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా కేశవరావుకు జనసేన పార్టీ నాయకుడు ఏపూరి పూర్ణ అభినందనలు తెలిపారు.

పోలీసులకు చిక్కితే శిథిలమే!

తుప్పు పడుతున్న రూ.లక్షలు వాహనాలు

తెనాలిరూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఏదైనా కేసులో పోలీసులకు చిక్కిన వాహనాలు శిథిలమై పోతున్నాయి. స్టేషన్ ప్రాంగణాల్లో రూ.లక్షలు విలువైన వాహనాలు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ తుప్పు పట్టిపోతున్నాయి. తుప్పుపట్టి నిరుపయోగంగా మారుతున్నా వాటిని విడుదల చేయడంపై పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వందల ద్విచక్రవాహనాలు ఇలా శిథిలమై ఉన్నాయి. ప్రమాదాలతో పాటు గంజాయి, మద్యం రవాణా తదితర కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు ఏళ్ల తరబడి స్టేషన్ ఆవరణలో ఉన్నాయి. ఆ వాహనాల్లోని బ్యాటరీలు, హారన్లు, ఇంజన్‌లోని విలువైన పరికరాలతో పాటు ఇతరత్రా సామగ్రి మాయమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. జరిమానా చెల్లించి వాహనాలు తీసుకెళ్లే అవకాశం వచ్చినా అప్పటికే అవి తుప్పుపట్టిపోవడంతో చాలామంది యజమానులు ఆసక్తి చూపడం లేదు. సీజ్ చేసిన వాహనాలను ఎప్పటికప్పుడు వేలం వేయకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొంది.



రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో తుప్పుపట్టిన వాహనాలు

జనగణనతోనే కులగణన చేపట్టాలి



బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న శంకరరావు

తెనాలి అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : జనగణనతోనే కులగణన కూడా చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ ఎంపీ పి.సత్యనారాయణ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారామ్ అహిర్‌కు వినతి పత్రం అందజేసినట్లు గురువారం తెలిపారు. అనాధిగా అన్యాయానికి, దోపిడికి గురవుతున్న ఓబీసీల సాధికారతకు కేంద్రానికి సిఫారసు చేయాలని కోరారు. మహిళ రిజర్వేషన్ చట్టానికి సవరణ చేయాలని. ప్రైవేట్ రంగంలో కూడా ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేంద్రంలో ఏర్పాటు చేసి ఓబీసీ ప్లాన్ రూపొందించి నిధులు కేటాయించాలన్నారు. క్రిమిలేయర్ తొలగించి ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలని, ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్, కేసన కోటేశ్వరరావు, విష్ణు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు..

రూ.58.27లక్షల ప్రాజెక్ట్ మంజూరు



ప్రాజెక్ట్ పత్రం అందజేస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు (విద్య) జూలై 17 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్.చరణ్ రాజకు న్యూఢిల్లీలో ఏఎన్ఆర్ఎఫ్, పీఎం ఈసీఆర్‌జీ (అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, ప్రైమ్ మినిస్టర్స్ ఎర్లీ కెరియర్ రీసెర్చ్ గ్రాంట్) నుంచి రూ.58.27 లక్షల ప్రాజెక్టు మంజూరైందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. " స్టడీ ఆఫ్ యాంటీ లీష్మానియల్ యాక్టివిటీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ సీడ్స్ ఆఫ్ కారికా పపాయా అగెన్స్ట్ లీష్మానియా డోనోవాని" అనే అంశంపై పరిశోధనకు గాను రాబోయే మూడేళ్లకు ప్రాజెక్ట్ గ్రాంటు మంజూరైందన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్. చరణ్ రాజను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

20న 'ఔషధ నిరోధకత'పై సదస్సు

- తెలుగు రాష్ట్రాల నుంచి 700 మంది వైద్యుల రాక
- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిశోర్ వెల్లడి



సీఎంఈ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నందకిషోర్, కల్యాణ్ చక్రవర్తి

గుంటూరు మెడికల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఔషధ నిరోధకత (యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్/ఏఎంఆర్) తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా రూపు దాలుస్తోందని, దీనిపై తగిన నియంత్రణ చర్యలు చేపట్టకపోతే ఇది మరో కరోనా మహమ్మారిలా మారుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం కలెక్టర్ బంగ్లా రోడ్డులోని ఐఎంఏ హాల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాంటీ బయోటిక్ ఔషధ నిరోధకతపై వైద్యుల్లో మరింత అవగాహన పెంచేందుకు ఐఎంఏ రాష్ట్ర శాఖ, క్లినికల్ ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ (సిడ్స్) సంయుక్త ఆధ్వర్యంలో జూలై 20న గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి నిరంతర వైద్య విద్య కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సదస్సులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 700 మంది వైద్యులు హాజరవుతున్నారని తెలిపారు. సిడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సీఎంఈ కార్యక్రమంలో మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై వివిధ అంశాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పేరుగడించిన వైద్య నిపుణులు సునీత నర్రెడ్డి, విష్ణురావు, సుమితారాయ్, లక్ష్మీ వేము, విజయ్ ఎలదండి, అనూప్ వారియర్, హరిప్రియా రెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ఐఎంఏ గుంటూరు అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, డాక్టర్ టి.సేవకుమార్, డాక్టర్ నీరెన్ ఆర్, డాక్టర్ డి.అమరలింగేశ్వరరావు, డాక్టర్ బి.సాయికృష్ణ సీఎంఈ పోస్టర్లను ఆవిష్కరించారు.

ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడు

- చుండూరు మండలం వేటపాలెంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ
- రాష్ట్ర హోంమంత్రి అనిత



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి అభివాదం చేస్తున్న హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే ఆనందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి

కొల్లూరు, చుండూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు అందరికి ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గురువారం బాపట్ల జిల్లా చుండూరు మండలంలో పెనుగుదురుపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వేటపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు రావూరి కృష్ణ ప్రసాద్ (బాబు) ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన ఎన్టీఆర్ భారీ కాంస్య విగ్రహాన్ని హోంమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం నాడు ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, అప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి, పేద వారి సంక్షేమం కోసం ఎన్టీఆర్ చూపిన మార్గంలో చంద్రబాబు నడుస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టి మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మలినేని'లో డిప్లమా తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న డీన్ డాక్టర్ రమేష్ బాబు

వట్టిచెరుకూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం డిప్లమా తరగతులు గురువారం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ల మాట్లాడుతూ తమ కళాశాలపై పూర్తి విశ్వాసంతో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పేందుకు ముందుకు రావడం తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల నిరంతర కృషి ఉంటుందన్నారు. కళాశాల డీన్ డాక్టర్ పి.రమేష్ బాబు మాట్లాడుతూ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా స్థాయి నుంచి సబ్జెక్ట్ నేర్చు కోవడం ద్వారా బీటెక్ విద్య చాలా సులభతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.ప్వారావు, డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, హెచ్‌వోడీ డాక్టర్ ఏఎస్‌కే చైతన్య, ఇన్‌చార్జ్ రవీంద్ర పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో ఉద్యోగాలంటూ వసూళ్లు



వేళాంగిణి రాజు అరెస్టు చూపుతున్న ఎస్ఐ వెంకట్

మంగళగిరి సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తిని మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కేసు వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన అంబటి వేళాంగిణి రాజు, భార్య అంబటి అనూష, వారి మేనల్లుడు అభి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి సుమారు రూ.12 లక్షలు వసూలు చేశారు. డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న మంగళగిరి పట్టణానికి చెందిన మిరియాల త్రినాథ్‌కు అనూషతో పరిచయం ఏర్పడింది. ఎయిమ్స్‌లో పనిచేస్తున్న అనూష తన భర్త వేలాంగిణి రాజు ఎయిమ్స్‌లోనే హెచ్ఆర్ మేనేజరుగా పనిచేస్తున్నాడని, రూ.2 లక్షలు చెల్లిస్తే హాస్పిటల్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికింది. ఆమె మాటలను పూర్తిగా నమ్మిన త్రినాథ్ తనతోపాటు తన స్నేహితుల ద్వారా కూడా రూ.2 లక్షల చొప్పున ఇప్పించాడు. ముగ్గురు నిందితులు వారికి నకిలీ నియామక పత్రాలు ఇచ్చారు. కొద్ది రోజులకు తాము మోసపోయామని గ్రహించిన బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే. నిందితులు దాటవేస్తూ వచ్చారు. గట్టిగా ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసు పెడతామని నిందితులు బెదిరించారని చెప్పారు. దీంతో బాధితుడు త్రినాథ్ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రధాన నిందితుడైన వేళాంగిణి రాజును గురువారం అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్ఐ వెంకట్ తెలిపారు. అనూష, అభి పరారీలో ఉన్నారని చెప్పారు.

నలుగురు ఏడీఏలకు పోస్టింగ్

గుంటూరు సిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో 40 రోజులుగా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఏడీఏ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్)లపై రాష్ట్ర అధికారులకు ఎట్టకేలకు కనికరం కలిగింది. పోస్టింగ్ కోసం ఏడీఏల ఎదురు చూపు అనే శీర్షికన ఈ నెల 16న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏడీఏ బోయపాటి రవి బాబును సత్తెనపల్లికి, ఏడీఏ మస్తానమ్మను క్రోసూరుకు, ఏడీఏ రమాదేవికి బాపట్ల శిక్షణా కేంద్రంలో పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పటివరకు క్రోసూరులో పనిచేసిన హనుమంతురావును పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి బదిలీ చేశారు.

56 పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

- మిగిలిన పాఠశాలలకు త్వరలో సర్దుబాటు

గుంటూరు (విద్య) జూలై 17 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాల్లో మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులను నియమిస్తూ డీఈఓ సీవీ రేణుక ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రజ్యోతిలో గురువారం మూత బడిలు అనే శీర్షిక ఉపాధ్యాయుల కొరతపై ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. కొరత ఉన్న పాఠశాలల్లో 56 మంది మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులకు విధులు కేటాయించారు. వెల్దుర్తి, బొల్లాపల్లి, వినుకొండ, కారంపూడి తదితర ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు వెంటనే ఉపాధ్యాయులు విధుల్లో చేరాలని డీఈఓ స్పష్టం చేశారు. వెల్దుర్తిలోని కొన్ని పాఠశాలల్లో అసిస్ట్ ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లను నియమించినట్లు ఎంఈఓ ఎస్కే ఎండీ కాశీం వెల్లడించారు. గురువారం ఆయన మండలంలోని కొన్ని పాఠశాలల్లో విస్తృత తనిఖీలు చేశారు.

పాస్టర్ల బెనిఫిషరీ నగదు తిరిగి ఇవ్వాలి

- జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసఫ్ మోసిగంటి



జోసెఫ్ మోసిగంటి

పొన్నూరు టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చర్చిల మరమ్మతుల కోసం గతంలో పాస్టర్లు చెల్లించిన బెనిఫిషరీ నగదును ప్రభుత్వం తిరిగి చెల్లించాలని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసఫ్ మోసిగంటి గురువారం కోరారు. 2018లో తూర్పు గోదావరి జిల్లాలో చర్చిల మరమ్మతుల కోసం ఒక్కో చర్చికి రూ.3 లక్షల చొప్పున 30 చర్చిలకు రూ.90 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ కింద 10 శాతం నగదును ప్రతి చర్చి నుంచి పాస్టర్లు రూ.30వేల చొప్పున ప్రభుత్వానికి మొత్తం రూ.9 లక్షలు చెల్లించారని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి చర్చిల మరమ్మతులకు కాంట్రిబ్యూటరీ నగదును చెల్లించినట్లు చెపాపరు. అప్పట్లో ఎన్నికల దృష్ట్యా వైసీపీ నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో చర్చిలకు ప్రభుత్వ నగదు చెల్లింపు ప్రక్రియ నిలిపివేశారని గుర్తుచేశారు. వైసీపీ వచ్చిన తరువాత ఈ సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ఎంత అన్యాయం చేసినప్పటికీ క్రైస్తవ సమాజం సొంత మనిషిగా అనుకోవడంలో అర్థం లేదన్నారు. జగన్ ప్రభుత్వంతో పోలిస్తే చంద్రబాబు పాలనలో క్రైస్తవ సమాజానికి మేలు జరిగిందన్నారు. పాస్టర్లు అప్పు చేసి చెల్లించిన కంట్రిబ్యూషన్ నగదు తిరిగి ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సామాజిక మాధ్యమాలపై పట్టు సాధించాలి



మాట్లాడుతున్న డాక్టర్ నారాయణ భరత గుప్తా

గుంటూరు (విద్య) జులై 17 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ స్థాయిలో విద్యార్థులు సామాజిక మాధ్యమాలపై అవగాహన ఉండాలని కళాశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత గుప్తా సూచించారు. సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాలలో జోన్ 3 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులకు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ వంటి మాధ్యమాలు కలిగి ఉండటం ద్వారా విశ్వజనీన విజ్ఞానం తెలుసుకోవడంతో పాటు తమ ఆలోచనలు, జ్ఞానాన్ని స్నేహితులతో పంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్ జ్యోత్స్న కుమారి, ఆర్జెడి డాక్టర్ పి.కళావతి, కాలేజీ ఎడ్యుకేషన్ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ తులసి మస్తానమ్మ, ఓఎస్డీ డాక్టర్ ఏవి కవిత, అనంతపురం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ, వేర్ ఇస్ అగ్రో లిమిటెడ్ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సిహెచ్ తులసి, బ్లాక్ బక్స్ సీఈవో టి.అనురాధ, జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.అపర్ణ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

వసతి.. దయనీయం

(5వ పేజీ తరువాయి)

నరసరావుపేట తదితర ప్రాంతాల్లో కళాశాల, పాఠశాల స్థాయి హాస్టళ్లు అద్దెభవనాల్లోనే ఉన్నాయి. అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఉన్నా హాస్టళ్ల పర్యవేక్షణ సక్రమంగా సాగడం లేదు. కొంతమంది వార్డెన్లు వెల్ఫేర్ ఆఫీసర్లను మేనేజ్ చేసి విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా విద్యార్థుల సంక్షేమం గాలిలో దీపం అన్న చందంగా మారింది. అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడినన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు వారికి ఇవ్వాల్సిన దుప్పట్లు కూడా సకాలంలో అందడం లేదు. ఏటా చలికాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వైద్య పరీక్షలు మరిచారు..

హాస్టళ్లలో వసతి పొందే విద్యార్థులకు కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాల్సిన వైద్య పరీక్షలు గత కొన్నేళ్లలో జరిగిన దాఖలాలు లేవు. ఫలితంగా విద్యార్థులు చర్మ సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు కలుషిత నీరు ఆహారం తీసుకుని విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నా పట్టించుకోవడం లేదు.

కాస్మోటిక్ చార్జీల కోసం ఎదురుచూపు

హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలి. అయితే ఇవి సక్రమంగా అందడం లేదు. కొంతంగా సబ్బులు నూనెలు తదితర వస్తువులు సొంత డబ్బులతోనే కొనుగోలు చేసుకుంటున్నారు.

తూతు మంత్రంగా మెనూ

విద్యార్థులకు నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయడం లేదు. ఫలితంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందని ద్రాక్షలాగా మారింది. గుంటూరులోని కొన్ని హాస్టళ్ల విద్యార్థులు సమీపంలోని అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మరికొందరు రైస్ కుక్కర్లను ఇళ్ల నుంచి తెచ్చుకొని హాస్టల్ గదుల్లోనే వంట చేసుకుంటున్నారు. ఇదంతా ఉన్నత స్థాయిలో అధికారులకు తెలిసిన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

పిడుగుపాటుకు వృద్ధుడి మృతి

భట్టిప్రోలు (కొల్లూరు), జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పిడుగు పాటుకు వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఓలేరు శివారు గ్రామం వెంకటరాజు నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. గుంటూరు లూర్దు మరియన్న (69) మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో దగ్గరలో ఉన్న వేప చెట్టు కింద తలదాచుకున్నాడు. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వోలకు తెలియజేశారు.

దెబ్బతిన్న భవనం

వేమూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి) జంపని గ్రామంలో పిడుగుపాటుకు భవనం దెబ్బతింది. ముస్లింపేటలోని షేక్ ఖాదర్‌వలి ఇంటిపై పిడుగు పడ్డది. భవనం పిట్టగోడలు, శ్లాబు కొంత భాగం వరకు దెబ్బతిన్నాయి. ఎలాంటి ప్రమాదం జరగలేదు.

36,922 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 35,268 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 36,922 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,521 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9600	10800
334	9500	13000	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	13400	334	9500	12800
273	----	-----	నెంబరు. 5	10000	13500
341	10000	13500	273	---	----
4884	---	----	341	10000	13800
సూపర్ 10	10000	13000	4884	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14000	తేజ	10000	13800
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	12700
బ్యాడిగి	10000	12300	దేవనూరు డీలక్స్	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12400	తాలుకాయలు	4500	7000

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ గుంటూరు సిటీలోని ప్రముఖ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 99899 09698. AJG-239520

→ విజయవాడ, మొగలరాజపురం నందు 24 గం.లు ఇంటిలో వంట పని మరియు ఇంటి పని చేయుటకు ఆడ మనిషి కావలెను. ఆసక్తికరమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: సెల్ : 83417 15255, 79974 43771. AJB-235377

రియల్ ఎస్టేట్

→ గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్డ్ ఫ్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph : 9848986831. SJAA-142

స్థలం అమ్మకము

→ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి దగ్గర, నేషనల్ హైవేకి సమీపంలో ఉన్న కంతేరులో తూర్పు ఫేస్ 200 గజాలు, స్థలం అమ్మకానికి కలదు. గజం 15,000/- సంప్ర॥ 9985 404047 AJG-239519

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999 AJB-209455

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు 99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిపి

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్


నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	104, 112, 123
చికెన్ విత్ స్కిన్(కిలో)	200.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	210.00



గుంటూరు :నాజ్అప్సర థియేటర్
గుంటూరు :హరిహరమహల్
గుంటూరు :ఫోనిక్స్‌మాల్ (మైత్రి)
ఒంగోలు :గోరంట్ల సినిమాస్
తెనాలి :మిని సంగమేశ్వర
చీరాల :సురేష్‌మహల్
నరసరావుపేట :లక్ష్మీ నరసింహాడీలక్స్
రేపల్లె :రాజ్యలక్ష్మీ
మాచర్ల :వెంకటేశ్వర
అద్దంకి :మిని వి.ఎస్.ఎస్

నేడు బ్రహ్మాండమైన విడుదల



గుంటూరు : పల్లవి డీలక్స్ A/c
గుంటూరు : శివ A/c
గుంటూరు : V-Platinos
గుంటూరు : మైత్రి A/c
చీరాల : మోహన్ A/c
ఒంగోలు : గోపి A/c
తెనాలి : ప్రియా కాంప్లెక్స్ A/c
నరసరావుపేట : ఈశ్వర్ మహల్ A/c
పిడుగురాళ్ళ : గంగా మహల్ A/c
మంగళగిరి : ఊర్వశి A/c
టంగుటూరు : శ్రీనివాస A/c

SRI SRIKRISHNA CHETA FILMS DISTRIBUTOR
K. శ్రీనివాసరావు, బాపట్ల, 9989585566

విజయవంతమైన 5వ వారం



కీర్తన ఎ/సి - గుంటూరు
హరిబీపుడ్ 70 ఎంఎం ఎ/సి - గుంటూరు
గుంటూరు జిల్లా: శ్రీ వెంగమాంబ సినిమాస్ సెల్: 9097519999



గుంటూరు :గౌరీశంకర్
గుంటూరు :నాజ్‌థియేటర్
గుంటూరు :హరిహరమహల్
గుంటూరు :ఫోనిక్స్‌మాల్ (మైత్రి)
గుంటూరు :సినీప్రైమ్
గుంటూరు :సినీస్క్వేర్
తెనాలి :సంగమేశ్వర కాంప్లెక్స్
ఒంగోలు :కృష్ణా
ఒంగోలు :రత్నమహల్
ఒంగోలు :రవిప్రియమాల్
నరసరావుపేట :శారదాంబ
నరసరావుపేట :గీతామల్టీప్లెక్స్
చిలకలూరిపేట :భాస్కర్
వినుకొండ :సురేష్‌మహల్
పొన్నూరు :శ్రీలక్ష్మీ
బాపట్ల :విజయకృష్ణ
రేపల్లె :బసవేశ్వర
సత్తెనపల్లి :సాయికృష్ణ
పిడుగురాళ్ళ :అశ్విని
మాచర్ల :శ్రీనివాస
మంగళగిరి :వెంకటేశ్వర
చీరాల :సురేష్‌మహల్
అద్దంకి :వి.ఎస్.ఎస్. కాంప్లెక్స్
టంగుటూరు :వెంకటేశ్వర
చీమకుర్తి :కె3కె సినిమా
దాచేపల్లి :అలంకార్
గురజాల :సత్యన్నారాయణ
పెదకూరపాడు :హుస్సేన్‌బాబా
చెరుకుపల్లి :జైహింద్
ఖాజీపాలెం :విజయలక్ష్మీ
ఇంకొల్లు :అలంకార్
యడ్లపాడు :జయలక్ష్మీ
మార్టూరు :పద్మావతి
వెల్లంపల్లి :జె.ఎం.ఆర్. థియేటర్
కొత్తపట్నం :బాల మురళి
ఈపూరుపాలెం :విజయలక్ష్మీ
నగరం :SSV సినిమాస్
దుగ్గిరాల :సరోజిని
తాడేపల్లి :రామకృష్ణ
తుళ్ళూరు :తులసి
మేదరమెట్ల :నారాయణచిత్రాలయ
కొల్లూరు :వెంకటేశ్వర
చేబ్రోలు :శ్రీమంత్
ఫిరంగిపురం :ఈశ్వరసాయి
కొమ్మాలపాడు :అప్సర
పెట్లూరివారిపాలెం :వెంకట్రామ
భట్టిప్రోలు :పార్వతి
చినగంజాం :అన్నపూర్ణ
నంబూరు :జయశంకర్
వల్లపర్ల :శ్రీనివాస

Vaaraahi Chalana Chitram release

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11213, 99854 11225, 99854 01877, 99854 04047, 99854 01614

గిరిజన గ్రామాలకు పూర్వ వైభవం

● టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను నిర్వీర్యం చేసిందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గిరిజన ప్రాంతాలను కూటమి ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేయటం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు. గిరిజనులకు రహదారి కష్టాలు తీరనున్నాయన్నారు. రాష్ట్రంలో ఏడు ఐటీడీఏల పరిధిలో 9031 గిరిజన గ్రామాలు ఉండగా వాటిలో 2162 పల్లెలకు ఇప్పటికీ రహదారి సదుపాయం లేదన్నారు. 2014-19 మధ్య టీడీపీ పాలనలో ఫీడర్ (బైక్) అంబులెన్సులను ప్రవేశపెట్టారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వీటిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిపుత్రుల వైద్య సదుపాయం కోసం గిరిజన ఏజెన్సీలలో కరడవలసలో కంటైనర్ ఆస్పత్రిని ఏర్పాటుచేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన యువతను ఉన్నత స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో విదేశాలలో ఉన్నత విద్య చదివే గిరిజన యువత కోసం విదేశీ విద్య పథకాన్ని తిరిగి అమలు చేయనుందన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా సివిల్స్‌కు సిద్ధమయ్యే విద్యార్థుల శిక్షణ కోసం 5 జాతీయ స్థాయి కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన యువత అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు. మన్యంలో కాఫీ తోటల పెంపకాన్ని కూటమి ప్రభుత్వం ప్రోత్సహింస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నే గిరిజన గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.

వైభవంగా శ్రీవారికి తిరుప్పావడసేవ

గుంటూరు(తూర్పు), జూలై 17(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీవారికి తిరుప్పావడసేవ వైభవంగా జరిగింది. తొలుత వేదపండితుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు విశేష అర్చనలు, అభిషేకాలు, అలంకరణ జరిగాయి. స్వామి దివ్య దృష్టి పడేలా చిత్రాన్న రాశి 18 అంగుళాల ఎత్తున ఏర్పాటు చేశారు. అష్టదిక్కులు, ఆరాధనలు జరిపి వివిధ రకాల పూల మాలలతో తిరుప్పావడపై అలంకరించారు. శ్రీనివాస గద్యాన్ని శ్రవణానందంగా పఠించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ధర్నాకు ఎస్టీయూ మద్దతు

గుంటూరు(విద్య), జూలై 17(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు నిర్వహించబోవు శాంతియుత ధర్నాకు ఎస్టీయూ మద్దతు ప్రకటిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు డీకే సుబ్బారెడ్డి, డి.పెదబాబు గురువారం ప్రకటన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సెంట్రల్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఆలిండియా అధికారులకు ప్రభుత్వ వాటాను 10 శాతం నుండి 14 శాతానికి పెంచుతున్నట్లుగా విడుదలైన జీవోకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సీపీఎస్ వాటాను 10 నుంచి 14 శాతానికి పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

తెలుగు చిత్రసీమపై సరోజాదేవిది చెరగని ముద్ర

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): తెలుగు చలన చిత్రసీమపై జగదేక నటి, అభినయ సరస్వతి బీ సరోజాదేవి ముద్ర ఎన్నటికీ చెరగనిదని రచయిత్రి, కవి పింగళి భాగ్యలక్ష్మీ కీర్తించారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ నటీమణి బి సరోజాదేవి సంస్మరణ సభ జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుభాషా నటిగా రెండు దశాబ్దాలపాటు సినిమాల్లో నటించారన్నారు. రంగస్థల నటుడు ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ తెలుగులో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ వంటి అగ్రనటుల సరసన నటించి మెప్పించారన్నారు. అనంతరం సరోజాదేవి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సీహెచ్ రాజ్యలక్ష్మీ, ప్రమీల, రాధిక, లక్ష్మీ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం ఎస్‌వీఎన్ కాలనీ, జేకేసీ కళాశాల రోడ్డు, తారకరామనగర్‌లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ ఎన్ గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అలానే కోబాల్డ్‌పేట ఫీడర్‌లో చెట్లకొమ్మలు తొలగించటంలో భాగంగా కోబాల్డ్‌పేట, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

శారదా కాలనీలో వివాహిత అదృశ్యం

గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదా కాలనీ ఒకటో లైన్‌కు చెందిన కె.ధనుప్రియ (21) అనే వివాహిత అదృశ్యమైంది. ధనుప్రియ, భవానీశంకర్ ప్రేమించుకుని నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. భవానీశంకర్ టైల్స్ పనిచేస్తుంటాడు. ధనుప్రియ 9 నెల క్రితం ద్విచక్ర వాహన షో రూమ్ లో ఉద్యోగానికి వెళ్ళింది. అక్కడ పనిచేసే యువకుడితో చనువుగా ఉండాన్ని గమనించిన భర్త, ఆమెను పని మాన్పించాడు. బుధవారం ఉదయం భవానీశంకర్ పనికి వెళ్ళగా సుమారు 10.30 సమయంలో ధనుప్రియ ఇంటికి తాళం వేసి ఎక్కడికో వెళ్ళింది. ఎదురింటిలో ఉన్న భవానీశంకర్ తల్లి ఇంటికి తాళాన్ని గమనించి కుమారుడుకి ఫోన్ చేసింది. దీంతో భవానీశంకర్ భార్యకి ఫోన్ చేయగా సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో ఇంటికి వచ్చిన భవానీశంకర్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, బంధువుల ఇళ్లల్లోనూ విచారించగా ఆమె ఆచూకీ లభించలేదు. భర్త భవానిశంకర్ ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ యువజన సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నిక

గుంటూరు(తూర్పు), జూలై 17(ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్‌పేటలో గురువారం అంబేద్కర్, యువజన సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికల కార్యక్రమాన్ని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాస్వామి పర్యవేక్షించారు. జిల్లా ఇన్‌చార్జిగా జ్యోతి దినేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం జ్యోతి దినేష్ మాట్లాడుతూ జిల్లాలో బడుగు, బలహీన వర్గాల హక్కులసాధనకై కృషి చేస్తానని స్పష్టం చేశారు.



పీ-4 పై పార్టీ శ్రేణుల్లో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి

గేమ్ చేంజర్‌గా పీ-4 కార్యక్రమం

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్-ప్రైవేటు-పీపుల్-పార్ట్‌నర్‌షిప్ పీ-4 కార్యక్రమం ఒక గేమ్ చేంజర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఆమె గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా 20వేల పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ఆ కుటుంబాలను దత్తత తీసుకొనే మార్గదర్శులను గుర్తించి, వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ కార్యక్రమానికి వ్యక్తులు, సంస్థల నుంచి మంచి స్పందన వస్తోందని, అదే స్థాయిలో పశ్చిమ నియోజకవర్గంలో కూడా స్పందన వచ్చేలా మార్గదర్శుల వద్దకు వెళ్లి వారిని చైతన్యపరచాలని చెప్పారు. పీ- 4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించి రాష్ట్రాన్ని జీరో పావర్టీ దిశగా నడిపించడానికి సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులు, పేదరికంలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించడం సాధ్యమని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ప్రతి డివిజన్ ను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 28వ డివిజన్ నల్లకుంట 12వ లైన్ నుండి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యకుడు ఏపీ యాదవ్ డివిజన్ నేతలతో కలిసి ఎమ్మెల్యే మాధవికి ఘన స్వాగతం పలికారు. అనంతరం డివిజన్‌లోని ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అభిప్రాయాలు తెలుసుకొని, ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఎమ్మెల్యే ఆరాతీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... 2024 ఎన్నికల ముందు వరకు 28వ డివిజన్‌లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వీటన్నిటి గురించి, అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామ న్నారు. అలాగే రూ.2.50 కోట్లతో సీతమ్మ కాలనీ, సంతోష్ నగర్, వెంకటరమణ కాలనీ, హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు నిర్మించామని, ఎన్జీఓ కాలనీ జీరో లైన్ నుండి 7వ లైన్ వరకు రోడ్లు నిర్మించామని, 8 కల్వర్టు నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, పరిశీలకులు సింహాద్రి కనకాచారి, మదమంచి శ్రీనివాస్, నల్లూరి శ్రీను, చల్లా నాంచరయ్య, మేడిశెట్టి వంశీకృష్ణ, చిట్టా ఆదినారాయణ, రెబ్బా రోశయ్య, కప్పల రామకృష్ణ, దొంతా ప్రశాంత్, రఘు, ప్రసాద్, రాజారావు, మస్తాన్ వలి, పవన్, యాసిన్, భాను, మదమంచి శ్రీను, చలమయ్య, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రగతినగర్ వాసులకు ట్యాంకర్లతో నీరు తెప్పించిన ఎమ్మెల్యే నసీర్

ఆరు నెలల్లో నందివెలుగు ఫ్లైఓవర్ పూర్తి చేస్తాం

● జూలై 19న నిర్మాణ పనుల పునఃప్రారంభం

● గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): గుంటూరు-డెల్టా ప్రాంతానికి వారధిగా ఉన్న నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆరు నెలల కాలంలోనే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. పార్టీ నాయకులతో కలిసి గురువారం ఆయన నందివెలుగు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను ఈ నెల 19వ తేదీన ప్రారంభించినట్లు వెల్లడించారు. 2014-19 మధ్య రూ.27కోట్లతో అప్పటి టీడీపీ నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు తట్ట మట్టి కూడా వేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక నాయకుల సహకారంతో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు సాధించుకోగలిగామని చెప్పారు.

● నియోజకవర్గ ప్రజలకు ఒక్క ఫోన్‌కాల్ దూరంలో ఉంటానని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తాగునీటి సమస్యతో సతమతమవుతున్న ప్రగతి నగర్‌వాసుల తాగునీటి సమస్యను గురువారం ఉదయం ఆయన తక్షణ ప్రాతిపదికన పరిష్కరించారు. తాగునీటి సమస్యపై ఫోన్ వచ్చిన వెంటనే అక్కడికి వెళ్లి స్థానిక మహిళలతో మాట్లాడి, ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారు. మున్సిపల్ అధికారులను పిలిపించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

● పేదలందరికీ ఇళ్లు అని చెప్పిన జగన్ ప్రజలను సొంతింటి కలను నాశనం చేశారని ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. వట్టిచెరుకూరు మండలంలోని అనంతవరప్పాడు లేఅవుట్లో పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా గత వైసీపీ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. 5600 ప్లాట్లు కేటాయిస్తే 16మంది మాత్రమే నివాసం ఉండటాన్ని గుర్తించిన ఆయన వైసీపీ సర్కార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలిక వసతులు కల్పించకపోవడంతో లబ్దిదారులు ఉండేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై డ్రోన్ నిఘా

● ఆటోల పెండింగ్ చలానాలపై ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



ఆటోల పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు డ్రోన్లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ ఏ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్లతో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణను పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ, డ్రోన్ కెమెరాల సహాయంతో నగరంలోని ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, 60 అడుగుల రోడ్, 40 అడుగుల రోడ్, కోడిగుడ్డు సత్రం వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టతర పరిస్థితులను డ్రోన్ల సహాయంతో గుర్తించి, మొబైల్ ట్రాఫిక్ వాహనాల సాయంతో వెంటనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. హిమని ఏరియా, ఫ్లవర్ మార్కెట్, పేరేచర్ల బస్టాప్, ఎత్తు రోడ్డు వంటి ప్రాంతాల్లో అక్రమ పార్కింగ్ వాహనాలు, తోపుడు బండ్లను గుర్తించి, వాటిని తొలగించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆటోలపై పెండింగ్‌లో ఉన్న చలానాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో సుమారు 40 ఆటోలపై ఉన్న చలానాలు గుర్తించి, రూ.40 వేల మేరకు అపరాధ రుసుం వసూలు చేశామన్నారు. ఇలాంటి ప్రత్యేక డ్రైవ్స్ ప్రతిరోజూ కొనసాగుతాయన్నారు. ఆటో డ్రైవర్లు తమ వాహనాలపై ఉన్న చలానాలను ఆన్‌లైన్ ద్వారా గానీ, లేదంటే పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి వెంటనే క్లియర్ చేసుకోవాలన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్ఐ రవీంద్రబాబు, ఆర్ఎస్ఐ పెద్దిరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



శాకాంబరి అలంకరణలో పార్వతీదేవి

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): శారదాకాలనీ 28వ లైనులోని ఓంకార శివ నాగేశ్వరస్వామి దేవాలయంలో ఆషాడమాసం పురస్కరించుకొని పార్వతీదేవి శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి సారె సమర్పించి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైకేఆర్ ట్రస్టు సేవలు చిరస్మరణీయం

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఏటా పేద విద్యార్థులకు లక్షలాది రూపాయలు ఉపకారవేతనాలు అందజేస్తున్న యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్టు చేస్తోన్న సేవలు చిరస్మరణీయమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు. వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షతన పెదపలకలూరులో యేరువ కోటిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. 50 విద్యాసంస్థల నుంచి హాజరైన అన్ని తరగతులకు చెందిన 1525మంది విద్యార్థులకు రూ.50 లక్షల మేర ఉపకార వేతనాల చెక్కులను ఎంపీ అందజేశారు. స్కాలర్‌షిప్ ద్వారా చదువుకుని ప్రస్తుతం విదేశాల్లో స్థిరపడిన యేరువ సాయిరామ్ తన తండ్రి యేరువ కోటిరెడ్డి పేరుతోఎందరికో స్కాలర్‌షిప్స్ అందిస్తూ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు యేరువ జగదీశ్వరి, పోలూరి వెంకటరెడ్డి, యేరువ శ్రీవేణి, యేరువ రమణి, యేరువ అభిరాం, నూనె ఉమామహేశ్వరరెడ్డి, సోమసాని ఝాన్సీ, మెట్టు అంజిరెడ్డి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, నూనె వెంకట కోటిరెడ్డి, నూనె గంగాధర్ రెడ్డి, శనగల సాంబిరెడ్డి, కొండలు తదితరులున్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దుతున్న సీతారామయ్య హైస్కూల్

● మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు



విద్యార్థి సాత్విక్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, పాటిబండ్ల విష్ణువర్ధన్ తదితరులు

గుంటూరు కార్పొరేషన్, జూలై 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న ఘనత పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌కు దక్కిందని మాజీ ఎమ్మెల్యే, పాఠశాల కమిటీ అధ్యక్షుడు దేవినేని మల్లికార్జునరావు తెలిపారు. ఇటీవల యూసీఎంఏసీ వారు నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో శ్రీపాటిబండ్ల సీతారామయ్య స్కూల్‌లో 2వ తరగతి విద్యార్థి కోడెబోయిన సాత్విక్ మెరిట్ అవార్డు సాధించినందుకు గురువారం ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ ఒక ఉన్నతమైన ఆశయ సాధన కోసం, విలువలతో కూడిన విద్యను బోధించడం సీతారామయ్య హైస్కూల్‌కి సాధ్యమన్నారు. పాఠశాల సెక్రటరీ, కరెస్పాండంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ విద్యార్థిని అభినందిస్తూ విద్యార్థులు అబాకస్ నేర్చుకోవడం వలన గణితం సులువుగా చేయగలిగే సామర్థ్యం పెంపొందుతుందని, విద్యార్థుల మేథస్సుకు పదును పెట్టడంలో, ఏకాగ్రత పెంచడంలో అబాకస్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ దోసకాయల దుర్గాశ్యామ్, ప్రైమరీ కోఆర్డినేటర్ దిల్ జహన్, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ టి.శ్రీదేవి, ఇన్‌ఛార్జి కె.హరిప్రియ పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న వామనాశ్రమ మహాస్వామీజీ, రవికుమార్ తదితరులు

27న గిరిజా కల్యాణం

● వామనాశ్రమ మహాస్వామిజీతో కలిసి పోస్టర్ల విడుదల

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఈనెల 10 నుంచి సెప్టెంబరు 7 వరకు జరిగే చాతుర్మాస దీక్షలో భాగంగా ఈనెల 27న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గిరిజా కల్యాణం నిర్వహిస్తున్నట్లు చాతుర్మాస సేవా సమితి కన్వీనర్ తటవర్తి రాంబాబు తెలిపారు. ఆర్ అగ్రహారంలోని శ్రీకన్యకా పరమేశ్వరిదేవస్థానంలో గురువారం జరిగిన సమావేశంలో వామనాశ్రమ మహా స్వామిజీతో పాటు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు గుడివాడ రవికుమార్, రాంబాబులు గిరిజా కల్యాణం పోస్టర్లు విడుదల చేశారు. గిరిజా కల్యాణంలో పాల్గొనటంతో యువతీ యువకుల వివాహ సంబంధిత దోషాలు తొలగుతాయన్నారు. కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు ఫోన్ నెంబర్ 94406 05773 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జుజ్జూరు శ్రీనివాసరావు, బాపారావు, కోటా శేషగిరి, మహంకాళి శ్రీనివాసరావు, సునీత, త్రిపురమల్లు వాణి తదితరులున్నారు.



చుట్టుగుంట సెంటర్‌లో గుంతలతో రహదారి


ఆదమరిస్తే అంతే..

● జీటీ రోడ్డులో గుంతలతో వాహనదారుల అవస్థలు



పొగాకు బోర్డు ఎదురుగా జీటీ రోడ్డులో..

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): అది నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారి. ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా అంతే.. అటుగా రాకపోకలు సాగించాలంటేనే వాహనదారులు బిక్కుబిక్కు మంటున్నారు. ఇదీ జీటీ రోడ్డులో ద్విచక్ర వాహనాలు నిత్యం ఎదుర్కొంటున్న పరిస్థితి. పొగాకు బోర్డు ఎదుటనున్న జీటీరోడ్డులో మధ్యలో గుంతలతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. పొగాకు బోర్డు ఎదురు రోడ్డులో, చుట్టుగుంట సెంటర్‌లో, లాలుపురం వీఐపీ రోడ్డు వైపునకు వెళ్ళే మార్గంలో గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డు నుంచి జీటీ రోడ్డు వైపునకు వచ్చే మార్గంలో మోకాలి లోతు గుంతలు దర్శనమిస్తున్నాయి. ఇక చుట్టుగుంట కన్నెగంటి హనుమంతు విగ్రహం సెంటర్ మలుపులో గుంతలతో వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక లాలుపురం వీఐపీ రోడ్డు మార్గంలో కూడా గుంతలతో దర్శనమిస్తుండటంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం రోడ్లులోని గుంతలకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



లాలుపురం వీఐపీ రోడ్డులో గుంతలు ఇలా..

కల్తీ ఎరువులు, పురుగు మందులు అమ్మితే క్రిమినల్ చర్యలు

● జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు



సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

గుంటూరు సిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కల్తీ ఎరువులు, పురుగు మందులు అమ్మితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం గుంటూరులోని ఎరువులు, పురుగు మందుల వ్యాపారులతో ప్రత్యేక సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరికి పత్తి సాగుపై పూర్తి స్పష్టత వస్తుందని అన్నారు. ఖరీఫ్‌కు అవసరం అయిన ఎరువులు అన్నీ అందుబాటులో ఉంచామని తెలిపారు. వ్యాపారులు రైతుల దగ్గర అధిక ధరలు వసూలు చేసినా, అవసరం లేని పురుగుమందులు అంతగట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది నమూనా లుసేకరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఓ గౌతమ్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





రోడ్లుపై నిలిచిన వర్షపు నీరు

ఉదయం భగ భగ.. మధ్యాహ్నం వర్షం

● ఎండ తీవ్రత నుంచి నగరవాసికి ఉపశమనం

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఉదయం నుంచే భానుడి భగభగలతో నగర వాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. మధ్యాహ్నం తరువాత ఆకాశం మేఘావృతమై వర్షపు జల్లులతో నగరం తడిసి ముద్దయింది. మధ్యాహ్నం కురిసిన వర్షంతో నగర వాసులు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు. గురువారం ఉదయం నుంచి ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే వాతావరణంలో మార్పు మొదలైంది. ఆకాశం మేఘావృతం కావటం ప్రారంభించింది. వర్షం ప్రారంభం కావటంతో చల్లటి గాలులు వీచాయి. దాదాపు అర్ధగంటకు పైగా వర్షం కురవటంతో నగర వాసులు ఉపశమనం పొందారు. వర్షపు జల్లులతో పలు ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిలిచింది. మొత్తానికి గురువారం కురిసిన వర్షంతో నగర వాసులకు ఉపశమనం కలిగించినట్లయింది.



నగరంలో కురుస్తున్న వర్షం

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన శ్రీ ఏకా దండయ్య పంతులు చారిటీస్, గుంటూరు తరఫున శ్రీ కొండూరి నందకిషోర్ వర్కింగ్ ట్రస్టీ గారి సంజాయిషీమేరకు యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియజేయటమైనది. ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మిక వేత్త శ్రీ ఏకా దండయ్య పంతులుగారు తన స్వంత ఆస్తులతో ఒక ప్రైవేటు ట్రస్టు ది.19-04-1944న తన రిజిస్టరు వీలునామా దస్తావేజు నెం.28/1944 గుంటూరు యస్.ఆర్.ఓ.ద్వారా ఏర్పాటుచేసి తన ట్రస్ట్ ఉద్దేశ్యములను పొందు పరచి, ట్రస్టీల నియామకములను కూడా నిర్దేశపరచి ది.03-07-1944న స్వర్గస్తులైనారు. ప్రస్తుత డోర్.నెం.29-1-103, 1/3 బ్రాడీపేట, గుంటూరులో తాను జీవించిన కాలంలోనే ఏకా దండయ్య ధర్మసత్రంను ఏర్పాటుచేసి సదరు సత్రం అనాథలకు తాత్కాలిక ఆశ్రయమునకు ఏర్పాటు చేసియున్నారు. గుంటూరు అరండల్‌పేట 7, 8 లైన్ల మధ్యగల Barracks నిరుపేద బ్రాహ్మణులకు తగు నెలసరి అద్దెకు ఇవ్వమని, అందులో ఒక భాగంలో ఆయుర్వేద వైద్యశాల నిర్వహించమని కోరియున్నారు. అదే విధంగా పెద్దబజారులో గల షాపులు అద్దెకు ఇవ్వమని, డొంకరోడ్డు, వల్లూరివారి తోట 6వ లైను, డోర్.నెం.7-13-31లో ప్రకృతి వైద్య శాల ఏర్పాటు చేయమని కోరియున్నారు. కొంతకాలం క్రితం 2022వ సంవత్సరంలో ఏకా వెంకట సుబ్రహ్మణ్యం, వీరి కుమారుడు ఏకా మహా తేజస్వీ వెంకట సాయి రామారావు అనువారలు వల్లూరువారి తోట 7వ లైనులో ఉన్న ఆస్తిలోనికి దౌర్జన్యంగా ప్రవేశించినారు. తరువాత ట్రస్టువారు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు గుంటూరు వారి కోర్టులో ఓ.యస్.నెం.51/2022గా దావాను స్వాధీనం కొరకు దాఖలుచేసినారు. ప్రస్తుతం సదరు దావా నిల్వలో వున్నది. ప్రత్తిపాడు గ్రామంలోగల డి.నెం.401లో య.4-75 సెంట్లు, నంబూరు గ్రామంలోగల డి.నెం.834 దాఖలా య.4-49 1/4సెంట్లు భూములు ట్రస్ట్ అధీనములో ఉన్నవి. పైపరిస్థితులలో దుర్బుద్ధితో సదరు ఏకా దండయ్యగారి మనవడు ఏకా వెంకట సుబ్రహ్మణ్యం, వీరి కుమారుడు ఏకా మహా తేజస్వీ వెంకట సాయి రామారావు పైనఉదహరించిన ప్రత్తిపాడుగ్రామం లోగల య.4-75 సెంట్లు భూమి, తమ సొంత భూమిగా పేర్కొనుచూ కరారు మరియదాను పేరుతో ది.30-01-2011న విక్రయ ద.నెం.16/2011 యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా ఒక విక్రయ దస్తావేజును సృష్టించియున్నారు. నాక్షయింటు ఓ.యస్.నెం.469/2014 మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు గుంటూరులో దావావేయగా సదరు దస్తావేజును రద్దుపరచి నా క్లయింటుకు స్వాధీనం చేసియున్నారు. దరిమిలా సదరు సుబ్రహ్మణ్యం, ఆయన కుటుంబ సభ్యులు 1/3 బ్రాడీపేట ఏకా దండయ్య సత్రం ఆక్రమించి తమ సొంత ఆస్తి అని అమ్మబోవుచుండగా నాక్షయింటు ట్రస్టీవారు అరండల్‌పేట పోలీసువారికి రిపోర్టు ఇవ్వగా వారు FIR No.391/2019గా నమోదుచేసి వారిని అరెస్టుచేసినారు. సదరు కేసు మహారాజశ్రీ రైల్వే కోర్టు గుంటూరులో సి.సి.నెం.67/2020గా ప్రస్తుతం విచారణలోవున్నది. కావున శ్రీ ఏకా దండయ్య పంతులు గారి తాలూకు ఆస్తులను ఎవరైనా ఏవిధంగానూ అన్యాక్రాంతములు వగైరాలు చేసిన యెడల నాక్షయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

నోట్: పై విషయములన్నియు తెలిసికూడా అన్యాక్రాంతములు చేసినను చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరు.

KONDURI KRISHNA RAO, Advocate
9th Line, A.T. Agraharam, Guntur. Cell: 9849183472

లాభసాటి సాగే లక్ష్యం

● ఆధునిక వ్యవసాయంతో రైతులకు ఆదాయం
● అన్నదాతలకు ఉపయోగ పడేలా కిసాన్ మేళాలు
● నడికూడి మార్కెట్ యార్డులో ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి



తక్కువ నీటితో పిచికారి విధానాన్ని పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి గొట్టిపాటి..

దాచేపల్లి, పిడుగురాళ్ల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి వ్యవసాయం లాభసాటి అనే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దాచేపల్లి మండలంలోని నడికూడి మార్కెట్ యార్డులో గురువారం జరిగిన కిసాన్‌మేళాలో పాల్గొన్న మంత్రి ప్రసంగించారు. ఒక్క గురజాల రైతులకే పరిమితం కాకూడదని రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కిసాన్ మేళాలు నిర్వహించాలన్నారు. ఖర్చులు తగ్గించుకుని అధునాతన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు కిసాన్ మేళాలు ఉపయోగపడతాయన్నారు. ఒకప్పుడు వ్యవసాయంతో వచ్చే ఆదాయంతో పొలాలు కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని నష్టాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే ధ్యేయంగా కాల్వల ఆధునికీకరణ, వ్యవసాయ యాంత్రిక పరికరాలను రాయితీతో రైతులకు అందిస్తుందన్నారు. మన దగ్గర పండే పంట ఉత్పత్తులను మన ప్రాంతంలోనే కాకుండా దేశం నలుమూలలా అందినప్పుడే రైతు లాభాల బాటలో ఉంటాడన్నారు. నల్లబర్లీ పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

వైసీపీ వాళ్లలా చేయొద్దు : ఎంపీ లావు



గతంలో వ్యవసాయ అధికారులు ఏదో మమ అనిపించేలా చేశారని, ఇప్పుడు అలా చేయకుండా ఏ పనిచేసినా రైతులకు ఉపయోగపడేలా చేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. వారానికి మూడు నాలుగు సార్లు పురుగు మందుల వాడకాన్ని రైతులు తగ్గించాలన్నారు. విత్తన ఎంపిక నుంచి పంట అమ్ముకునే వరకు రైతులు పడుతున్న ఇబ్బందులను తగ్గించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. పంట పండించడం, ఆ పంటను విక్రయించుకోవడం మధ్య రైతులు ఎంతో నలిగిపోతున్నారన్నారు. కిసాన్ మేళాలను అమరావతి, నరసరావుపేట, వినుకొండ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయాలన్నారు.

వైసీపీ పాలనలో నిర్లక్ష్యం: ఎమ్మెల్యే యరపతినేని



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. సాగు ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందేలా కిసాన్ మేళాలు ఉపయోగపడతాయన్నారు. రైతులు బాగున్నప్పుడే దేశం, రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఆదాయంతో పాటు ఆరోగ్యాన్ని తెచ్చిపెడుతుందన్నారు. చివరి భూములకు సాగునీరు అందించేందుకు మేజర్, మైనర్ కాల్వల ఆధునికీకరణ పనులు చేస్తున్నామన్నారు. రైతులు బాగుండాలి, ఖర్చులు తగ్గించుకోవాలి, ఉత్పత్తులు పెరగాలి.. అనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా సదస్సులు : కలెక్టర్ అరుణ్‌బాబు



వాతావరణాన్ని బట్టి సాగు చేసేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఆధునిక పద్ధతులతో ఖర్చులు తగ్గించుకునేలా రైతులకు సూచించాలన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు మాట్లాడుతూ పల్నాడులో వ్యవసాయంతోనే రైతుల జీవన విధానం ముడిపడి ఉందన్నారు. సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఖర్చులు తగ్గించి అధిక ఉత్పత్తులు సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీలో.. నేడు సీఎం చంద్రబాబు పర్యటన

● ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీలో సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం నీరుకొండ గ్రామంలో ఉన్న ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీలో శుక్రవారం జరగనున్న గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ - 2025 ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహాతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. సీఎం కార్యక్రమ సభా స్థలి, సీటింగ్, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టం, మీడియా గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించారు. యూనివర్శిటీ 3వ అంతస్థులో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను సందర్శించారు. యూనివర్శిటీ అధికారులను సమన్వయం చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.నారాయణ రావు, ప్రో-వైస్ చాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ అధికారులున్నారు. పాల్గొన్నారు.

నల్ల బర్లీ కొనుగోళ్లకు.. అదనపు సెంటర్ల పరిశీలన

గుంటూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా నల్లబర్లీ కొనుగోలు సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు గురువారం ఏపీ మార్క్‌ఫెడ్ గుంటూరు జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, పల్నాడు జిల్లా మేనేజర్ మురళీకృష్ణోర్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం సత్తెనపల్లి, నాదెండ్ల మండలం గణపవరం ప్రాంతాల్లో పర్యటించారు. సత్తెనపల్లి ఏఎంసీ, సీడబ్ల్యూసీ, నాదెండ్ల మండలం గణపవరం గ్రామ పరిధిలోని ప్రైవేటు గోదాములను పరిశీలించారు. సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది రైతులకు రోజువారీ షెడ్యూలింగ్ చేసే అవకాశం కల్పించి, త్వరితగతిన కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ముగిసిన ఏఎన్‌యూ ఐసెట్

●19న ఫలితాలు విడుదల ● 21న ప్రవేశాలు

పెదకాకాని, జులై 17(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జనరల్ ఎంబీఏ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ హెచ్‌ఆర్‌ఎం కోర్సులలో సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరి సీట్ల భర్తీకి గురువారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసిందని ఏఎన్యూ పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య పి.బ్రహ్మాజీరావు గురువారం తెలిపారు. ప్రవేశ పరీక్షకు 119 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 100 మంది హాజరయ్యారని చెప్పారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈ నెల 19న విడుదల చేస్తామని, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 21వ తేదీ నుంచి ప్రవేశాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రవేశాలకు వచ్చే విద్యార్థులు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, మార్కుల జాబితాలు, టీసీతో పాటు ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లతో విశ్వవిద్యాలయంలోని పీజీ ప్రవేశాల కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

23న ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష

ఏఎన్యూ ఇంజనీరింగ్ కళాశాలలో డ్యూయల్ డిగ్రీ విధానంలో బీటెక్ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ కోర్సులలో సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరి సీట్ల భర్తీకి ఈ నెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య పి.బ్రహ్మాజీరావు తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు 200కు పైగా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. సెల్ఫ్ సపోర్టింగ్ కేటగిరీ సీట్లలో ఆయా కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాదని తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని విశ్వవిద్యాలయంలోని తమ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పొందవచ్చన్నారు.

ముగిసిన జడ్పీటీసీ, ఎంపీపీల శిక్షణ

గుంటూరు సిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మూడు రోజులు కొనసాగిన మహిళా జడ్పీటీసీ, ఎంపీపీ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైన్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ప్రారంభించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా ప్రజా ప్రతినిధుల పాత్ర, విధులు, బాధ్యతలు, గ్రామసభ, విధానాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వ ప్రభావం, కార్యాచరణ ప్రణాళిక అనే అంశాలపై శిక్షకులు ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. చివరి రోజు ప్రజాప్రతినిధులందరితో కలిసి జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, జడ్పీ సీఈవో జ్యోతిబసు గ్రూప్ ఫోటో దిగారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం గురువారం నాటికి 560.70 అడుగులు ఉంది. ఇది 234.07 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ 1800 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1800 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 69,522 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో..

అచ్చంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో గురువారం 14.15 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 5,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం ఆరు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

కళ తప్పుతోన్న కర్రసాము!

● ప్రాచీన యుద్ధ విద్యలపై యువత అనాసక్తి
● వయసు సడలుతున్నా.. కర్ర వదలని మాస్టారు వీరరాఘవులు
● ఎంతో మంది శిష్యులను తీర్చిదిద్దిన గురువు
● నేడు పండగలకు, పలు సందర్భాల్లో ప్రదర్శనలు
● మనుగడకు ప్రభుత్వ ప్రోత్సాహం కావాలంటూ విజ్ఞప్తి



సత్కారం పొందిన సాపా వీరరాఘవులు

(ఆంధ్రజ్యోతి, చిలకలూరిపేట): కర్ర సాము, కత్తి సాము ప్రాచీన సాంప్రదాయ క్రీడలు. పాత సినిమాల్లో ఎన్టీఆర్, కాంతారావు, రాజనాల వంటి సినీ నటులు కర్రలు, కత్తులతో ఫైటింగ్ చేస్తుంటే సినీ ప్రేక్షకుల చప్పట్లు, ఈలలతో థియేటర్లు దద్దరిల్లేవి. కాలక్రమంలో ఈ క్రీడలు అంతరించిపోతున్నాయి. ప్రత్యేక సందర్భాలు, పండుగల వేళ కర్రసాము, కత్తిసాము ప్రదర్శనలతో సాధన చేసిన కొద్దిమంది ఈ కళ అంతరించిపోకుండా కంటికి రెప్పలా కాపాడుకొస్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 400 మంది కర్రసాము చేసేవారు. ఇప్పుడు అతి కొద్దిమంది మాత్రమే మిగిలి ఉన్నారు. శిక్షణ ఇచ్చే గురువులు లేకపోగా.. శిక్షణ పొందడానికి ముందుకు వచ్చే యువకులు కూడా కనిపించడం లేదు. పదేళ్ల క్రితం వరకు చిలకలూరిపేట సీఆర్ క్లబ్‌లో వీరాంజనేయ మల్లయుద్ధ వ్యాయామ శాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో రెండుమూడు రోజులపాటు కర్రసాము పోటీలు జరిగేవి. బాణాకర్ర, ఒంటి చెడి కర్ర, రెండు చెడి కర్రల విభాగాల్లో పోటీలు నిర్వహించేవారు. పది జానలు, ఐదు జానలు, నాలుగు జానల కర్రలతో పోటీల్లో పాల్గొనేవారు. మొదట్లో రంగులు పూసి.. కర్రసాము ద్వారా ఎదుటి వ్యక్తి శరీరానికి రంగు అంటుకున్న దానిని బట్టి పోటీల్లో పాయింట్లు ఇచ్చేవారు.

75 ఏళ్ల వయసులోనూ..

తన దివంగత గురువులు బిరుదు సుబ్బయ్య, సూరం నాగభూషణం, చల్లా వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఇప్పటికీ దసరా పండగ రోజు 75 ఏళ్ల సాపా వీరరాఘవులు చిలకలూరిపేట కళా మందిర్ సెంటర్‌లో ప్రదర్శన ఇస్తున్నారు. ప్రతి ఉగాదికి ఇక్కడి కావమ్మతల్లి గుడి వద్ద కర్రసాము, కత్తిసాము ప్రదర్శనలు ఇస్తూ.. దశాబ్దాల తరబడి వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. కర్రలు, కత్తులతో పలు రకాల విన్యాసాలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. కత్తిసాములో వాడే ఇనుప, ఇత్తడి కత్తి, డాలు, ఈటె, జింక కొమ్ములు వంటి వస్తువులను కాజా మొహిద్దీన్, పలువురు గురువుల నుంచి ఆయన సేకరించారు. ఆదరణ కోల్పోతున్న ఈ క్రీడలను కాపాడేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



కర్రసాము వీరరాఘవులు

చిలకలూరిపేట చెందిన సాపా వీరరాఘవులు కర్రసాము, కత్తిసాములో ఎంతో ప్రావీణ్యం సాధించారు. కర్రసాము, కత్తిసాము మాస్టారుగా పేరుపొందారు. రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలకు ఆయన న్యాయ నిర్ణేతగా వ్యవహరించేవారు. ఆయన గతంలో బాపట్ల, దుగ్గిరాల, రాజమండ్రి, చిలకలూరిపేటలో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచారు. ఆసక్తి గల వారికి కర్రసాములో శిక్షణ ఇచ్చేవారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కర్రసాము సాధన చేసేవారు. చిలకలూరిపేటకు చెందిన పేరుబోయిన వెంకటేశ్వర్లు, సుంకర హరిబాబు, అమీర్‌బాబు, లూథర్, సాప ఆదినారాయణ, వేల్పుల శివరామకృష్ణ ఆయన దగ్గర శిక్షణ పొందారు. వీరంతా పండుగ రోజుల్లో పలు చోట్ల ప్రదర్శనలు ఇచ్చేవారు. వ్యక్తిగతంగా, బృందాలుగా ఈ ప్రదర్శనలు కొనసాగుతుండేవి.



కర్ర సాము, కత్తి సాము ప్రదర్శనలో పాల్గొన్న ప్రముఖులు

సాగరం ఘుమ ఘుమలు



చేపలను శుభ్రం చేస్తున్న మహిళ

ఆలోచన ఉంటే ఉపాధి కొదవ లేదు. తెలిసిన పనిని తెలివిగా మలుచుకుంటే ఆదాయం అదే తెచ్చిపెడుతుంది. కానీ, దానికీ 'సమయం' రావాలి. ఆ పర్యాటక సమయాన్నే.. ఉపాధిగా మలుచుకుంటున్నారు.. విజయాపురిసౌత్ మత్స్యకారులు. నాగార్జున సాగర్‌కు వచ్చే పర్యాటకులకు మీనా ముక్కలకు మసాలాలు దట్టించి, సలసల కాగే నూనెలో వేయించి అందిస్తున్నారు. రోడ్డు పక్కనే చిన్న చిన్న గుడెసెలు వేసుకుని.. పెద్ద పెట్టుబడి లేకుండా..జీవనోపాధి పొందుతున్నారు. ఒక్క చేపల ఫ్రై మాత్రమే కాదు.. వేడి వేడి అన్నంలోకి చేపల పులుసు.. ఎవరైనా.. ఆర్డర్ ఇస్తే చేపల ఊరగాయలు కూడా అందిస్తున్నారు.

● పర్యాటకులకు..పసందైన చేప వంటకాలు
● స్థానిక మత్స్యకారులకు ఆదాయ మార్గం
● చేపల ఫ్రై..పులుసు.. ఆర్డర్ ఇస్తే ఊరగాయ
● ఉన్న ఊర్లోనే ఉపాధి.. రోడ్డు పక్కనే దుకాణం

వమాచర్ల టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం నాగార్జున సాగర్ విజయపురి సౌత్ మత్స్యకారులకు చేపల వేటే జీవనాధారం. అయితే చేపలు పట్టి విక్రయించడమే కాదు.. వాటిని వేయించి వేడివేడిగా పర్యాటకులకు అందిస్తూ ఆదాయం పొందుతున్నారు. ఇలా ఒక కుటుంబం నుంచి మొదలైన ఈ చిరు వ్యాపారం.. నేడు 50 కుటుంబాలకు చేరింది. నాగార్జున సాగర్‌కు వచ్చే పర్యాటకులకు అప్పటికప్పుడు వేడి వేడిగా ఫిష్ ఫ్రై, ఫిష్ కర్రీ అందిస్తున్నారు. ముందుగా ఆర్డర్ ఇస్తే చేప పచ్చళ్లు కూడా తయారు చేసి సప్లయి చేస్తున్నారు. నాగార్జున సాగర్ వై జంక్షన్ నుంచి మొదలుపెట్టుకొని నూతన బ్రిడ్జి వరకు రోడ్డుకు ఇరువైపులా చిన్న పాకలు ఏర్పాటు చేసుకున్నారు. మత్స్యకార మహిళలు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫిష్ ఫ్రైలు అందిస్తూ.. అన్ని ఖర్చులు పోనూ రోజూ రూ. 600 నుంచి రూ. 1000 దాకా ఆదాయం గడిస్తున్నారు.

ఫ్రైకు వాడే చేపలు

నల్ల బొచ్చులు, రవ్వలు, పాంప్లెట్లు వంటి చేపలను ప్రధానంగా ఫ్రై చేసి అందిస్తున్నారు. కళ్ల ముందే ఫ్రెష్‌గా చేపలను చూపించి అప్పటికప్పుడు శుభ్రపరిచి కార్న్ పౌడర్, కారం, ఉప్పు, తగినంత గరం మసాలా దట్టించి బాండీలో సలసలలాడే మంచి నూనెలో ఫిష్ ముక్కలు వేయించి ఇస్తున్నారు. సుదూర ప్రాంతాల పర్యాటకులు, హైదరాబాద్ వెళ్లే వారు.. ఇక్కడ రోడ్డు పక్కన వాహనాలు నిలుపుకొని ఓ చేప ముక్క రుచి చూసి వెళ్తుంటారు. మరికొంత మంది మహిళలు చేప పులుసు, వైట్ రైస్ అందుబాటులో ఉంచి వినియోగదారులకు అందిస్తున్నారు. ఇలా మత్స్యకార కుటుంబాలు స్థానికంగానే ఉపాధిని పొందుతున్నాయి.



బాండీలో చేపలను ఫ్రై చేస్తున్న మహిళ

సాగర్‌కు పర్యాటకుల తాకిడి..

ఎగువ రాష్ట్రాల్లో కృష్ణా నదికి వరద నీరు చేరి దిగువకు శ్రీశైలం, నాగార్జున సాగర్ వరద ప్రవహిస్తున్నప్పుడు క్రస్ట్ గేట్లు ద్వారా నీటి విడుదల చేస్తారు. ఇలాంటి సమయాల్లో పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. మత్స్యకార కుటుంబాలకు ఈ సమయమే.. ఎక్కువగా వ్యాపారం సాగుతుంది. జూలై, ఆగస్టు, సెప్టెంబరులో పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది.



రోడ్డు పక్కన పాకను ఏర్పాటు చేసి..

తిరుపతి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ధర్మవరానికి పొడిగింపు



గుంటూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నెమలిపురి, రొంపిచర్ల నూతన రైలు మార్గంలో ప్రవేశపెట్టిన నాందేడ్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ని ఆగస్టు ఒకటో తేదీ నుంచి ధర్మవరం వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1, 8, 15, 22, 29(శుక్రవారం) తేదీల్లో 07189- నాందేడ్ - ధర్మవరం ప్రత్యేక రైలు సాయంత్రం 4.30కి బయలుదేరి అర్ధరాత్రి 12.03కి నడికుడి, 12.28కి పిడుగురాళ్ల, 12.58కి నెమలిపురి, 1.23కు రొంపిచర్ల, 1.58కి వినుకొండ, శనివారం వేకువజామున 5.30కి నంద్యాల, మధ్యాహ్నం 12 గంటలకు తిరుపతి, సాయంత్రం 5.30కి ధర్మవరం చేరుకొంటుంది. 07190 ధర్మవరం - నాందేడ్ ప్రత్యేక రైలు ఆగస్టు 3, 10, 17, 24, 31(ఆదివారం) తేదీల్లో వేకువజామున 5.30కి బయలుదేరి ఉదయం 10.20కి తిరుపతి, సాయంత్రం 4.10కి నంద్యాల, రాత్రి 7.28కి వినుకొండ, 8.03కి రొంపిచర్ల, 8.28కి నెమలిపురి, 8.58కి పిడుగురాళ్ల, 9.28కి నడికుడి, 11.48కి చర్లపల్లి, సోమవారం వేకువజామున 5.18కి బాసర, ఉదయం 8.30కి నాందేడ్ చేరుకొంటుంది.

హైదరాబాద్ - కొల్లం - హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు

07193 హైదరాబాద్ - కొల్లం ప్రత్యేక రైలు ఆగస్టు 16 నుంచి అక్టోబరు 11వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 11.10కి బయలుదేరి 11.30కి సికింద్రాబాద్, ఆదివారం రాత్రి 2.59కి నడికుడి, 3.43కి పిడుగురాళ్ల, 4.33కి సత్తెనపల్లి, 5.30కి గుంటూరు, మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతి.. సోమవారం వేకువజామున 4.09కి చెంగనూరు, ఉదయం 7.10కి కొల్లాం చేరుకొంటుంది. 07194 కొల్లాం - హైదరాబాద్ ప్రత్యేక రైలు ఆగస్టు 18 నుంచి అక్టోబరు 13వ తేదీ వరకు ప్రతి సోమవారం ఉదయం 10.45కి బయలుదేరి 11.48కి చెంగనూరు, అర్ధరాత్రి 2.55కి తిరుపతి, మంగళవారం ఉదయం 10.40కి గుంటూరు, 11.33కి సత్తెనపల్లి, 11.53కి పిడుగురాళ్ల, మధ్యాహ్నం 12.19కి నడికుడి, 3.55కి సికింద్రాబాద్, సాయంత్రం 5.30కి హైదరాబాద్ చేరుకొంటుంది.

కన్యాకుమారి - హైదరాబాద్ - కన్యాకుమారి ప్రత్యేక రైలు సర్వీసులు

07239 కన్యాకుమారి - హైదరాబాద్ ప్రత్యేక రైలు ఆగస్టు 15 నుంచి అక్టోబరు 10వ తేదీ వరకు ప్రతి శుక్రవారం వేకువజామున 5.15కి బయలుదేరి మధురై, కొడైకెనాల్ రోడ్డు, తంజావూరు, కుంభకోణం, చిదంబరం, తిరువణ్ణామలై మీదగా రాత్రి 10.10కి తిరుపతి, శనివారం వేకువజామున 5.50కి గుంటూరు, ఉదయం 7 గంటలకు సత్తెనపల్లి, 8 గంటలకు నడికుడి, మధ్యాహ్నం 1.05కి సికింద్రాబాద్, 2.30కి హైదరాబాద్ చేరుకొంటుంది. 07230 హైదరాబాద్ - కన్యాకుమారి ప్రత్యేక రైలు ఆగస్టు 13 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు ప్రతీ బుధవారం సాయంత్రం 5.20కి బయలుదేరి 5.45కి సికింద్రాబాద్, రాత్రి 9.19కి నడికుడి, 9.59కి సత్తెనపల్లి, 11 గంటలకు గుంటూరు, గురువారం ఉదయం 7.30కి తిరుపతి, మధ్యాహ్నం 12.40కి తిరువణ్ణామలై, రాత్రి 9.45కి మధురై, అర్ధరాత్రి దాటాక 2.30కి కన్యాకుమారి చేరుకొంటుంది.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

పశ్చిమ డెల్టాకు 3506 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జూలై 17(ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమ డెల్టాకు ప్రకాశం బ్యారేజి నుంచి 3506 క్యూసెక్కుల నీటిని గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.6 క్యూసెక్కుల నీటి మట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 156 క్యూసెక్కుల నీరు, రేపల్లెకాల్వకు 1064, తూర్పు కాల్వకు 580, పశ్చిమకాల్వకు 156, నిజాంపట్నం కాల్వకు 359, కొమ్మమూరు కాల్వకు 773 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 845 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 9,300, గరిష్ఠధర రూ.10,511 మోడల్‌ధర రూ.10,000 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 9,300, గరిష్ఠధర రూ.10,290, మోడల్‌ధర రూ.10,000 పలికాయి.

పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

పెదనందిపాడు, జూలై 17(ఆంధ్రజ్యోతి): నాగులపాడు ఉపమార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సుభిక్షా సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కొల్లా సీతారామయ్య మార్క్‌ఫెడ్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులకు ఫ్యాక్స్ ద్వారా గురువారం వినతిపత్రం పంపించారు. మండలంలో సుమారు 6వేల ఎకరాల పొగాకు పంట సాగు చేశారని, కనీసం వంద ఎకరాల పంట కూడా రైతులు అమ్ముకోలేదని, స్థానిక ఎమ్మెల్యే పలు సమావేశాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారే తప్ప అమలు చేయలేదన్నారు. అధికారులు ఈ ప్రాంతానికి వచ్చి గోడౌన్లను పరిశీలించిన దాఖలాలు కూడా లేవని తెలిపారు. యార్డులో గోడౌన్లు ఉన్నాయని అవి ప్రస్తుతం వినియోగంలో ఉన్నప్పటికీ దాంట్లో ఉన్న సరుకును బయటకు తీసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

తాడికొండ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రిన్సిపాల్ హామీ

గుంటూరు మెడికల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తాడికొండలోని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రాన్ని (ఆర్‌హెచ్‌టీసీ) గురువారం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారీ సందర్శించి, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. తాడికొండతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కల్పించాల్సిన అవసరమైన వసతులు అడిగి తెలుసుకున్నారు. కళాశాల బయోకెమిస్ట్రీ విభాగంతో చర్చించి ఈ కేంద్రంలో అన్ని రకాల బయోకెమిస్ట్రీ పరీక్షలు నిర్వహించేందుకు తగినట్లుగా వెంటనే ఆటోమేటిక్ ఎనలైజర్ పరికరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్ ఏర్పాటు కోసం డీఎంహెచ్‌వోకి లేఖ రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా నరేష్

తాడేపల్లి టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి ట్రాఫిక్ సీఐగా నరేష్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తాడేపల్లిలో ఆయన లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐగా, సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన నరేష్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

బాలిక మృతిపై తల్లి ఫిర్యాదు

దుగ్గిరాల, జూలై 17(ఆంధ్రజ్యోతి): తొమ్మిదో తరగతి చదివే కుమార్తె మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తల్లి దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దుగ్గిరాల దళితవాడకు చెందిన కొక్కిలిగడ్డ స్రవంతి, భర్త రాజశేఖర్‌కు మూడేళ్లుగా దూరంగా ఉంటోంది. కాగా తొమ్మిదో తరగతి చదువుతున్న స్రవంతి కుమార్తె కొక్కిలిగడ్డ అమూల్య తండ్రివద్దే ఉంటోంది. ఇటీవల మూడ్రోజులుగా జ్వరంతో ఉందని చెప్పారని, జ్వరానికే తన కుమార్తె మృతి చెందిందని చెప్పడంతో, బిడ్డ మృతికి కారణాలేంటో విచారించాలని కోరుతూ, దుగ్గిరాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరవి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వట్టిచెరుకూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కుర్నూతల గ్రామ సమీపంలో గల ప్రత్తిపాడు రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెలుతూ ఆగివున్న ఆర్టీసీ బస్సును ఢీకొని గాయపడి చికిత్స పొందుతున్న యడ్లపాడు గ్రామానికి చెందిన నాగచౌదరి(45) గురువారం మృతి చెందినట్లు సీఐ రమానాయక్ తెలిపారు. నాగచౌదరి క్యాటరింగ్ మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై గుంటూరు నుంచి ప్రత్తిపాడు వైపు వెళుతూ ఆగివున్న బస్సును ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. అంబులెన్సు ద్వారా ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

గేదెను ఢీకొట్టి ద్విచక్ర వాహనదారుడి మృతి

ప్రత్తిపాడు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాత్రి సమయంలో ద్విచక్ర వాహనం దారుడు గేదెను ఢీ కొట్టి మృతి చెందిన ఘటన మండలపరిధిలోని కోయవారిపాలెం సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన షేక్ అన్సార్ (45) బీరువాలు తయారు చేసే కంపెనీలో పనిచేస్తుంటాడు. నిత్యం ప్రత్తిపాడు నుంచి గుంటూరుకు ద్విచక్రవాహనంపై వెళ్లి రాత్రి తిరిగి ప్రత్తిపాడు వస్తుంటాడు. బుధవారం రాత్రి ప్రత్తిపాడు తిరిగి వస్తున్న సమయంలో కోయవారిపాలెం వద్ద రోడ్డుకు గేదె అడ్డుగా రావడంతో దానిని గుద్దుకుని అక్కడే పడిపోయాడు. తలకు బలమైన దెబ్బ తగిలింది. వెంటనే గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. ఈ మేరకు అన్సార్ భార్య జకీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం

● నియోజకవర్గంలో 13వేల ఇళ్లను సందర్శించాం ● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

తుళ్లూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేది కూటమి ప్రభుత్వమేనని, గత వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై ఏనాడు స్పందించలేదని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన నెక్కల్లు, వడ్డమాను గ్రామాల్లో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి పలకరించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని ఆరా తీశాడు. తాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. రాజధాని అభివృద్ధితో సమానంగా గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి విషయంలో సంక్షేమ పథకాలు అమల్లో రాజీ పడమని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు కూటమి పాలనపై సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు. తల్లికి వందనం రాని వారిని గుర్తించి పరి



నెక్కల్లులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

ష్కరిస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల అభివృద్ధి సీఆర్డీఏ కమిషనర్‌తో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గంలో 13వేల ఇళ్లను సందర్శించామని తెలిపారు. కొత్తగా టిడ్కో ఇళ్ల వారికి రుణ సమస్య ఉందని ప్రభుత్వం దృష్టిలో పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో వడ్డమాను గ్రామ అధ్యక్షుడు పుచ్చకాయల సాంబశివరావు, నెక్కల్లు అధ్యక్షుడు ఆలూరి రామారావు, మండల అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు జొన్నలగడ్డ కిరణ్, మండల రైతు నాయకులు చిలుకూరి వెంకటరెడ్డి, దామినేని శ్రీనివాసరావు, పుట్టి రామచంద్రరావు, బెల్లంకొండ నరసింహారావు, రావెలగోపాల కృష్ణ, రామినేని చిన్నా, రావెల శ్రీనివాస రావు, పూజల నాగహుస్సేన్, జొన్నలగడ్డ మధు, కాటా అప్పా రావు, మూల్పూరి శ్రీనివాసరావు, గుమ్మా లక్ష్మీనారాయణ, పిన్నక సాంబశివరావు, మహిళా నేతలు షైనేని గిరిజా, పోలు దుర్గ తదితరులు పాల్గొన్నారు. ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి మంచంలో ఉన్న వడ్డమానుకు చెందిన టీడీపీ కార్యకర్త ముప్పా నరసింహారావును ఎమ్మెల్యే పరామర్శించారు. టీడీపీ నాయకులు ధనేకుల సుబ్బారావు, పుట్టి రామచంద్రరావు అం దించిన పదివేలు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే బాధితుడికి అందించారు.

సమాజం మెచ్చే పౌరులుగా ఎదగాలి

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

మేడికొండూరు జూలై 17 (ఆంధ్రజ్యోతి): చదువు ద్వారా ఉన్నత స్థితికి చేరుకొని సమాజం మెచ్చే పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. మేడికొండూరు మండలం గుండ్లపాలెం గ్రామంలోని ఎన్నారై కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో ఆలపాటి ప్రసంగిస్తూ ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా చదువు కొనసాగించి మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని కోరారు. కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శరత్ మాట్లాడుతూ 10కోట్ల వ్యయంతో పాలిటెక్నిక్ భవనాన్ని నిర్మించడమే కాకుండా నూతన ఆవిష్కరణల కోసం అధునాతన కంప్యూటర్ వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అనూహ్య మాట్లాడుతూ విద్యార్థులు అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే శ్రమను నమ్ముకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని చెప్పారు. తమ లక్ష్యసాధనలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగాలని ఆమె కోరారు. సభలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ విజయ్ శైలేంద్ర, ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ తదితరులు

తిలక్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు తాము సాధించిన ర్యాంకు ద్వారా వచ్చిన ఏ బ్రాంచ్‌లో నైనా చేరి అందులో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ శైలేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డి.సంజయ్, ఏవో బండారు సీతారామయ్య, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరి, అధ్యాపకులు డాక్టర్ చంద్రమౌళి, కోట శ్రీనివాస రావు, రవికాంత్, రాము, డాక్టర్ జియావుర్ రెహమాన్ తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయితో జీవితాలు నాశనం : సీఐ

తాడేపల్లి (వడ్డేశ్వరం), జూలై 17 (ఆంధ్రజ్యోతి): గంజాయి వాడకంతో జీవితాలు నాశనమవుతాయని భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లొద్దని తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు చెప్పారు. గురువారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఈ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిలు వేధింపులకు, ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని కళాశాలల వద్ద నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ సూచనల నేపథ్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ ఎవరైనా వేధింపులకు పాల్పడుతున్నా, గంజాయి తీసుకుంటున్నా సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్‌ఐ ఖాజావలి మాట్లాడుతూ గంజాయి వినియోగిస్తూ పట్టుబడిన వారికి ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామన్నారు. కారక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు యూనిఫామ్ పంపిణీ



యూనిఫామ్ అందుకున్న క్లాప్ మిత్రలతో డీఎల్‌పీవో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని తుమ్మలపాలెంలో క్లాప్ మిత్రాలకు యూనిఫామ్‌తో పాటు పారిశుధ్య సిబ్బందికి అవసరమైన మెటీరియల్‌ను డీఎల్‌పీవో శ్రీనివాసరావు పంపిణీ చేశారు. పారిశుధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పనిచేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామంలోని దుకాణాల వద్దకు వెళ్లి వారికి డస్ట్ బీన్‌లలోనే చెత్త వేయాలని సూచించే బ్యానర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ షఫి, పంచాయతీ కార్యదర్శి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలి : ఎంపీపీ



మహిళలు తయారు చేసిన జూట్ బ్యాగ్‌లను ప్రదర్శిస్తున్న నాయకులు, అధికారులు

దుగ్గిరాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయ సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. ఇటీవల నెలరోజులపాటు జూట్ బ్యాగ్‌ల తయారీపై శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఇంటివద్దే ఉంటూ ఆర్థికాభివృద్ధి కోసం చేతివృత్తులలోనూ నైపుణ్యం సాధించాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ ప్రభుత్వం రూ.15వేల మేర ఖర్చయ్యే శిక్షణను ఉచితంగా మహిళలకు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించిందన్నారు. జిల్లా వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ పీవీ విజయలక్ష్మి, ఎంపీపీ, కూటమి నాయకుల చేతులమీదుగా జూట్‌బ్యాగ్‌ల తయారీలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. రూరల్‌సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సందీప్, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి, మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, గూడూరు వెంకట్రావు, పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, డ్వాక్రా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ఏపీఎం సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పరిశోధనా కేంద్రాల ఏర్పాటు

తాడికొండ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మోతడకలో పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు జేఎన్‌టీయుకే కాకినాడ నుంచి అనుమతి లభించినట్టు కార్యదర్శి వై సుజిత్‌కుమార్ గురువారం తెలిపారు. ఈసీఈ, సీఎస్‌ఈ విభాగాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టు ప్రిన్సిపాల్ కే నాగ శ్రీనివాసరావు తెలిపారు. పరిశోధన కేంద్రాల వల్ల కొత్త విషయాల ఆవిష్కరణ, సాంకేతిక, నైపుణ్యాల అభివృద్ధి విజ్ఞానాన్ని పెంపొందించడం, ఉపాధి అవకాశాల సృష్టి, వంటి ప్రయోజనాలుంటాయన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా కేంద్రాలను మంజూరు



పరిశోధనా కేంద్రాల ఏర్పాటు అనుమతి పత్రాలు అందజేస్తున్న జేఎన్‌టీయూకే ప్రతినిధులు

చేసిన జేఎన్‌టీయుకే కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీహెచ్ ఎస్ఆర్కే ప్రసాద్, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్లు బాలమురళీకృష్ణ, సుబ్బారావు, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు.

ప్రాతూరులో సుపరిపాలన-తొలిఅడుగు

తాడేపల్లి (ప్రాతూరు), జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో టీడీపీ గ్రామ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి నేతలు, కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి పాటి బండ్ల నరసింహారావు, సంకురు బాబు, వంశీ, రమేష్, రాము, ఆలపాటి సాంబశివరావు, విద్యాసాగర్, బాబూరావు, జోషి, దిబ్బయ్య, కోటేశ్వరరావు, శ్యామ్, మధు, సునీల్, శేఖర్, నాని, మరియమ్మ, రూతమ్మ, ఆదిమ్మ, జోసే రాణి, సునీత, మల్లేశ్వరి, చిన్నమ్మాయి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రత్తిపాడు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఏడీఏ మురళీకృష్ణ, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్తిపాడులోని పలు దుకాణాల్లో రికార్డులు, స్టాక్‌లను పరిశీలించారు. ఇందులో సుమారు రూ.45 వేల విలువ చేసే విత్తనాలతో పాటు రూ.5.28 లక్షల విలువ చేసే ఫర్టిలైజర్స్ అమ్మకాలను నిలుపుదల చేశారు. వ్యవసాయశాఖ అధికారి సుగుణ బేగంతో పాటు డీఏవో ఆఫీస్ టెక్నికల్ ఏవో సునిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయాలి

మంగళగిరి సిటీ, జూలై 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్‌ను వెంటనే విడుదల కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం మంగళగిరిలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో నేతలు మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని విద్యార్థి సంఘాలు చేసిన ఆందోళనల ఫలితంగా ప్రభుత్వం దిగొచ్చి డిగ్రీ అడ్మిషన్ల జీవోను విడుదల చేసిందని చెప్పారు. ఇంటర్ పరీక్షలు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. వెంటనే డిగ్రీ ప్రవేశాల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్‌జీ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్, విద్యార్థి నాయకులు రాజేష్, కిరణ్, రఫీ, భాను, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపుపై డీఎల్‌పీవో విచారణ

ప్రత్తిపాడు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులోని రక్షిత మంచినీటి చెరువు, హిందూ శ్మశాన వాటికల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలంటూ ప్రత్తిపాడుకు చెందిన పడబక్కల పరమేశ్వరరావు హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. దీనిపై కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో శ్రీనివాసరావు పిటిషన్ దారుడైన పరమేశ్వరరావును వి



పరమేశ్వరరావును విచారిస్తున్న డీఎల్‌పీవో శ్రీనివాసరావు

చారించారు. దీనికి సంబంధించి పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు డీఎల్‌పీవో తెలిపారు.

అరవింద స్కూల్ పార్లమెంటరీ ఎన్నికల విజేతల ప్రమాణ స్వీకారం

తాడేపల్లి (కుంచనపల్లి), జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో గురువారం స్కూల్ పార్లమెంటరీ ఎన్నికల విజేతల ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇంద్రాణి, పాఠశాల ముఖ్య విద్యార్థి నాయకుడు ఆదర్శ్ తో ప్రమాణం చేయించగా పాఠశాల డైరెక్టర్ అరవింద్ ఎన్నికైన ఇతర విద్యార్థులచే ప్రమాణం చేయించారు. పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ పద్మ, ఎన్నికైన నాయకులకు హోదా పత్రాలు అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొ



విద్యార్థులతో మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

న్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని చిన్ననాటి నుంచే విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకో వాలన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావును సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని దుగ్గిరాల మండలం కేఆర్ కొండూరులో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కూటమి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీపీ షేక్ జబీన్, టీడీపీ మండల అధ్య క్షురాలు కేసంనేని శ్రీఅనిత,



జాకీర్, టీడీపీ నాయకులు

(దుగ్గిరాల, ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిలో ఘనంగా సీపీఐ ప్రాంత ద్వితీయ మహాసభ

తాడేపల్లి టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత ద్వితీయ మహాసభను తుడిమిల్ల వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆడినమాట తప్పి ప్రజలను వంచనకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ సర్దుబాటు, చార్జీల పేరుతో 15వేల 485 కోట్ల భారం వేసిందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించేందుకు పూనుకుని దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందన్నారు. గతంలో ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విద్యుత్ చార్జీల పెంపును స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, అవసరమైతే పగులగొట్టాలని పిలుపునిచ్చారన్నారు. మరి నేడు మాట తప్పి, మడమ తిప్పారన్నారు. ఈ మహాసభలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, అన్నవరపు ప్రభాకర్, జాలాది జాన్‌బాబు, సుహాస్, మానికొండ డాంగే తదితరులు పాల్గొన్నారు.

● సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శిగా కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శులుగా తుడిమిల్ల వెంకటయ్య, మునునూరు సుహాస్, కమిటీ సభ్యు లుగా మానికొండ డాంగే, గుంటక సాంబిరెడ్డి, శీలం శ్యామ్, మునగాల రామారావు, షేక్ బాషా, శివ, గౌరిలను ఎన్నుకున్నారు.

బ్యాటరీ ఆటోలకూ దరిద్రం పట్టించారు

● వైసీపీ ఐదేళ్ల పాలనలో చిన్న రిపేర్లు కూడా చేయలేదు
● ఇప్పుడవి పనికి రాకుండా పోయాయి

తుళ్లూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నగరాన్ని గ్రీన్ అండ్ బ్లూగా చేయాలని గత టీడీపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఎలక్ట్రికల్ ఆటోలను ప్రవేశపెట్టింది. దివ్యాంగులు వృద్ధులు సచివాలయం పని మీద వస్తే వారిని బస్‌స్టాప్ నుంచి లోపలికి తీసుకెళ్లటానికి పొల్యూషన్ లేని ఆటోలను ఉపయోగించారు. అంతేగాక ఉద్యోగులకు కూడా ఇవి ఆసరాగా సచివాలయంలో సేవలందించాయి. వైసీపీ సర్కార్ రావటంతో బ్యాటరీ ఆటోలకు దరిద్రం పట్టించారు. ఏ చిన్నపాటి రిపేరు వచ్చినా పక్కన పడేసేవారు. ఎండకు ఎండి వానకు తడిసి వాడపోవటం వల్ల వాటిని రిపేర్లు చేయటం మరింత జటిలంగా తయారైంది. అలా పక్కన పడేసి పనికి రాకుండా పోయిన రాష్ట్ర సచివాలయంలోని పది ఆటోలను ప్రస్తుతం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయానికి చేరాయి. ఇటీవల వేలం వేయటానికి సీఆర్డీఏ అధికారులు ప్రయత్నం చేశారు. వాటిని తీసుకోవటానికి ఎవరూ ముందుకు రాలేదు. మూలన పడేసిన ఆటోల విలువ కొత్తవి కొనాలంటే దాదాపు 33లక్షల వరకు ఖర్చవుతుంది.



తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో మూలన పెట్టేసిన బ్యాటరీ ఆటోలు

రైతులకు వెన్నుదన్నుగా పీఏసీఎస్ నిర్వహణ

● నూతన అధ్యక్షుడు పాతూరి కృష్ణారావు

వట్టిచెరుకూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రైతులకు వెన్నుదన్నుగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా సకాలంలో రుణ సదుపాయాలను అందిస్తూ సంఘం అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తామని లేమల్లెపాడు పీఏసీఎస్ అధ్యక్షులు పాతూరి కృష్ణారావు తెలిపారు. స్థానిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గురువారం సెక్రటరీ నిమ్మగడ్డ రంగారావు ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడిగా పాతూరి కృష్ణారావు, సభ్యులుగా గంగసాని తిరుపతిరావు, కాకుమాను నిర్మల రైతుల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు స్థానిక టీడీపీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు బొమ్మినేని బాస్కరరావు, షైనేని శివబాబు, అయినంపూడి నాగేశ్వరరావు, గ్రామ దేవదాయ, ధర్మదాయ చెరువు కమిటీ ఛైర్మన్ ఒంగోలు కృష్ణారావు, ఎంపీటీసీ క్రోసూరి నాగరాజకుమారి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి, వట్టిచెరుకూరు పీఏసీఎస్ సెక్రటరీ ప్రసాదు, భీమినేని పాపారావు, కొనిజేటి బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.



పీఏసీఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పాతూరి కృష్ణారావు, సభ్యులు

రూ.3 లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కు అందజేత

మంగళగిరి సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణం ఇస్లాంపేటకు చెందిన షేక్ నసీమాకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) మంజూరైంది. ఈ చెక్కును స్థానిక టీడీపీ నాయకులు గురువారం నసీమా కుటుంబసభ్యులకు అందజేశారు. తమకు ఎల్‌వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక వ్యయ ప్రయాసలకోర్చి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా త్వరగా సాయం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం, నేతలు షేక్ నాగుల్ మీరా, సయ్యద్ ఖలీల్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



నసీమా కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న టీడీపీ నేతలు

సబ్సిడీపై అందించే డ్రోన్‌లను సద్వినియోగించుకోవాలి

● ఎంపీపీ షేక్ జబీన్

దుగ్గిరాల, జూలై 17(ఆంధ్రజ్యోతి):: రాష్ట్ర ప్రభుత్వం 80శాతం సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్‌లను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. చిలువూరులో యువతకు ఉపాధి కల్పించేందుకై రూ.9.5 లక్షల విలువ గల డ్రోన్‌ను 80శాతం సబ్సిడీపై రూ.లక్షా 90వేలకు ఎంపీపీ జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యంల చేతుల మీదుగా అందించారు. జబీన్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందుల పిచికారీకి డ్రోన్లు ఉపయోగపడతాయన్నారు. డ్రోన్‌లతో రైతులకు సేవలందించడం ద్వారా ఐదుగురు యువకులు ఉపాధి పొందవచ్చునన్నారు. ఏవో విజయబాబు, ఈవో శరత్, జలాలుద్దీన్, బాజుద్దీన్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.



చిలువూరులో సబ్సిడీపై డ్రోన్‌ను లబ్ధిదారునికి అందిస్తున్న ఎంపీపీ జబీన్, సర్పంచ్ మాణిక్యం తదితరులు

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన శ్రీ ఏకా దండయ్య పంతులు చారిటీస్, గుంటూరు తరఫున శ్రీ కొండూరి నందకిషోర్ వర్కింగ్ ట్రస్టీ గారి సంజాయిషీమేరకు యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియజేయటమైనది. ప్రముఖ న్యాయవాది, ఆధ్యాత్మిక వేత్త శ్రీ ఏకా దండయ్య పంతులుగారు తన స్వంత ఆస్తులతో ఒక ప్రైవేటు ట్రస్టు ది.19-04-1944న తన రిజిష్టరు వీలునామా దస్తావేజు నెం.28/1944 గుంటూరు యస్.ఆర్.ఓ.ద్వారా ఏర్పాటుచేసి తన ట్రస్ట్ ఉద్దేశ్యములను పొందు పరచి, ట్రస్టీల నియామకములను కూడా నిర్దేశపరచి ది.03-07-1944న స్వర్గస్థులైనారు. ప్రస్తుత డోర్.నెం.29-1-103, 1/3 బ్రాడీపేట, గుంటూరులో తాను జీవించిన కాలంలోనే ఏకా దండయ్య ధర్మసత్రంను ఏర్పాటుచేసి సదరు సత్రం అనాథలకు తాత్కాలిక ఆశ్రయమునకు ఏర్పాటు చేసియున్నారు. గుంటూరు అరండల్‌పేట 7, 8 లైన్ల మధ్యగల Barracks నిరుపేద బ్రాహ్మణులకు తగు నెలసరి అద్దెకు ఇవ్వమని, అందులో ఒక భాగంలో ఆయుర్వేద వైద్యశాల నిర్వహించమని కోరియున్నారు. అదే విధంగా పెద్దబజారులో గల షాపులు అద్దెకు ఇవ్వమని, బొంకరోడ్డు, వల్లూరివారి తోట 6వ లైను, డోర్.నెం.7-13-31లో ప్రకృతి వైద్య శాల ఏర్పాటు చేయమని కోరియున్నారు. కొంతకాలం క్రితం 2022వ సంవత్సరంలో ఏకా వెంకట సుబ్రహ్మణ్యం, వీరి కుమారుడు ఏకా మహా తేజస్వీ వెంకట సాయి రామారావు అను వారలు వల్లూరువారి తోట 7వ లైనులో ఉన్న ఆస్తిలోనికి దౌర్జన్యంగా ప్రవేశించినారు. తరువాత ట్రస్టువారు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు గుంటూరు వారి కోర్టులో ఓ.యస్.నెం.51/2022గా దావాను స్వాధీనం కొరకు దాఖలుచేసినారు. ప్రస్తుతం సదరు దావా నిల్వలో వున్నది. ప్రత్తిపాడు గ్రామంలోగల డి.నెం.401లో య.4-75 సెంట్లు, నంబూరు గ్రామంలోగల డి.నెం.834 దాఖలా య.4-49 1/4సెంట్లు భూములు ట్రస్ట్ అధీనములో ఉన్నవి. పైపరిస్థితులలో దుర్బుద్ధితో సదరు ఏకా దండయ్యగారి మనవడు ఏకా వెంకట సుబ్రహ్మణ్యం, వీరి కుమారుడు ఏకా మహా తేజస్వీ వెంకట సాయి రామారావు పైనఉదహరించిన ప్రత్తిపాడుగ్రామం లోగల య.4-75 సెంట్లు భూమి, తమ సొంత భూమిగా పేర్కొనుచూ కరారు మరియదాను పేరుతో ది.30-01-2011న విక్రయ ద.నెం.16/2011 యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా ఒక విక్రయ దస్తావేజును సృష్టించియున్నారు. నాక్షయింటు ఓ.యస్.నెం.469/2014 మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు గుంటూరులో దావావేయగా సదరు దస్తావేజును రద్దుపరచి నా క్లయింటుకు స్వాధీనం చేసియున్నారు. దరిమిలా సదరు సుబ్రహ్మణ్యం, అయన కుటుంబ సభ్యులు 1/3 బ్రాడీపేట ఏకా దండయ్య సత్రం ఆక్రమించి తమ సొంత ఆస్తి అని అమ్మబోవుచుండగా నాక్షయింటు ట్రస్టీవారు అరండల్‌పేట పోలీసువారికి రిపోర్టు ఇవ్వగా వారు FIR No.391/2019గా నమోదుచేసి వారిని అరెస్టుచేసినారు. సదరు కేసు మహారాజశ్రీ రైల్వే కోర్టు గుంటూరులో సి.సి.నెం.67/2020గా ప్రస్తుతం విచారణలోవున్నది. కావున శ్రీ ఏకా దండయ్య పంతులు గారి తాలూకు ఆస్తులను ఎవరైనా ఏవిధంగానూ అన్యాక్రాంతములు వగైరాలు చేసిన యెడల నాక్షయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

నోట్: పై విషయములన్నియు తెలిసికూడా అన్యాక్రాంతములు చేసినచో చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరు.

KONDURI KRISHNA RAO, Advocate
9th Line, A.T. Agraharam, Guntur. Cell: 9849183472

21న పోస్టల్ సేవల్లో అంతరాయం

తెనాలి, మారీసుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ ఖాతాదారులకు ఈ నెల 21వ తేదీన పోస్టల్ సేవల్లో ఆధునిక డిజిటల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నందున అంతరాయం ఏర్పడుతుందని తెనాలి డివిజన్ పోస్టాఫీసుల సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాసు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తెనాలి డివిజన్‌లోని అన్ని పోస్టాఫీసులలో తపాలశాఖ ఏపీటీ అప్లికేషన్‌ను ప్రవేశపెడు తుందన్నారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌కు మారడానికి 21వ తేదీన పోస్టాఫీసుల్లో ఎటు వంటి పబ్లిక్ లావాదేవీలు జరగవని, తిరిగి 22వ తేదీ నుంచి పోస్టల్ సేవలు అందుబాటులో ఉంటా యని సూపరింటెండెంట్ శ్రీనివాసు పేర్కొన్నారు. ఖాతాదారులు గమనించి సహకరించాలని కోరారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్య మిస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. స్థానిక నియోజక వర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం పొన్నూరు పట్టణ, మండలంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద వర్తించని వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేయిం చుకునే పేదల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందుతున్నట్లు చెప్పారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. అలాగే కుటుంబానికి ఆసరాగా ఉండే వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. అలాంటి కుటుంబాలను కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నట్లు చెప్పారు. కూటమి ప్రభు త్వంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి చూసి ప్రతి పక్షం ఓర్వలేక అనవసర విమర్శలు చేస్తోందని ఎద్దేవా



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

చేశారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణానికి చెందిన కొంగల వినీత రూ.30,028, కోట శశాంక్‌కు రూ.72,250. పదుమర్తి సారికకు రూ.58,590, మూకిరి విజయలక్ష్మికి రూ.1,05,452, మన్నే కవితకు రూ.28,176, షేక్ జైబూన్‌కు రూ.25,240, మండల పరి ధిలోని పచ్చల తాడిపర్రు గ్రామానికి చెందిన నర్రా శ్రీహరికి రూ.1,32,570, కట్టెంపూడి గ్రామానికి చెందిన వాడాలశెట్టి రాంబాబుకు రూ. 1,55,564, గోపిశెట్టి సుధారాణికి రూ.74,160, ఎక్కడి అంకమ్మరావు రూ. 85,000, ఏపూరి వీరరాఘవమ్మకు రూ.30,250, చిన్నఇటుకంపాడుకు చెందిన మాతురాజు శ్రీకాంత్‌కు రూ.2.56లక్షలు, జూపూడికి చెందిన మల్లంపాటి కోటే శ్వరమ్మకు రూ.59,990, సుభాషిణికి రూ.30,786, మమామిళ్లపల్లికి చెందిన శ్రీగిరి సుబ్బారావు రూ.30,786, సూదా శివపార్వతికి రూ.42,919, దొప్ప లపూడి గ్రామానికి చెంది ఉపమావులూరి ధర్మతేజకు రూ.35,000, మన్నవ గ్రామానికి చెందిన పోలిశెట్టి కోటమ్మకు 70,000 సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన జీతం గోపికృష్ణ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు రూ. 1,00,000, పట్ట ణంలోని కొమరగుంట రవీంద్రకుమార్ సతీమణికి రూ.1,00,000, నరసింగ వెంకటేశ్వర్లు భార్యకు రూ.1,00,000 సాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ బాధిత కుటుంబా లకు అందజేశారు.

హోంశాఖ మంత్రి అనితకు ఘన స్వాగతం



తెనాలిలో హోంమంత్రి అనితను కలిసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలిరూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగల పూడి అనితకు తెనాలిలో ఘన స్వాగతం లభించింది. గురువారం చుండూరు మండలంలోని వేటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, అనంతరం సురిపాలనలో - తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటి పర్యటనకు ఆమె విచ్చేశారు. తెనాలిలో ఓ ప్రైవేట్ హోట ల్‌కు వచ్చిన హోంమంత్రిని వేమూరు ఎమ్మెల్యే నక్కాఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు, పెద్దసంఖ్యలో కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తెలుగుమహిళలు చీరలు, పసుపు కుంకుమ అందించి ఆమెను ఘనంగా సత్కరించారు. పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పొన్నూరులో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ

● కమిషనర్ రమేష్‌బాబు



పట్టణంలో పర్యటిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరు టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో పచ్చదనం పెంపొందించ డంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలి పారు. గురువారం పొన్నూరు పట్టణంలోని పలు వార్డుల్లో జీబీసీ రోడ్లో మున్సిపల్ కమిష నర్ పర్యటించారు. జీబీసీ రోడ్డులో ఎత్తుపెరిగి డివైడర్లు ఉన్న విద్యుత్ దీపా లకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. చెట్టును పూర్తిగా తొలగించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పట్టణంలో రహదారుల వెంట చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కాలువల్లో సిల్టు తొలగింపు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యతను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో పొన్నూరుకు 11వ స్థానం

పొన్నూరు టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్ర మంలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో పొన్నూరు పురపాలక సంఘంకు 11వ ర్యాంకు లభించినట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు గురువారం తెలి పారు. గత కొద్ది రోజులుగా పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం అమల్లో భాగంగా ఈ ర్యాంకు లభించినట్లు తెలిపారు. ఓడీఎఫ్ ప్లస్ కార్యక్ర మంలో భాగంగా పొన్నూరు పురపాలక సంఘం పురోగతి సాధించినట్లు చెప్పారు. 50వేల నుంచి 3లక్షల లోపు జనాభా ఉన్న కేటగిరిలో ఈ ర్యాంకు లభించింది. పొన్నూ రు పురపాలక సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రణాళికలతో ముందుకు సాగడం వలన ఈ ర్యాంకు లభిం చినట్లు తెలిపారు.

స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలి

● వీసీకి ఏబీవీపీ నాయకుల వినతి

పెదకాకాని, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరి షత్ (ఏబీవీపీ) నాయకులు కోరారు. గురు వారం ఈ మేరకు వర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, రెక్టార్‌కు వినతిపత్రం అందజే శారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు హేమంత్‌రామ్ మాట్లాడుతూ స్వామి వివేకా నంద బోధనలు, సిద్ధాంతాలు ప్రతితరం వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయ న్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో గోడలమీద రాసిన స్వామి వివేకా నంద సూక్తులు ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. విశ్వవిద్యాల యంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పా టుచేసి విగ్రహం చుట్టూ విద్యార్థులు ప్రశాం తంగా కూర్చునేలా ఏర్పాటు చేయగలిగితే ఎంతోమంది విద్యార్థులు దేశం గురించి ఆలో చించేలా తీర్చిదిద్దవచ్చన్నారు.

ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో హర్షాతిరేకాలు

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ పనితీరుతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తు న్నారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు. సుపరి పాలనలో- తొలి అడుగు కార్యక్రమంలో గురు వారం కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పట్టణంలోని 38, 39 వార్డుల్లో పర్య టించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో సంతోషంగా ఉన్నామని పెద్దఎత్తున ప్రజలు తెలుపుతున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పెంచిన పింఛన్ ప్రతి నెలా 1వ తేదీనే ఇంటికి అందుతుందని ఆర్థికంగా తాము నిలదొక్కుకునేలా ప్రభుత్వం పనితీరుతో సంతృ ప్తిగా ఉందన్నారు. రేషన్ బియ్యం సైతం నెల చివరి వారంలోనే ఇంటికి తీసుకువచ్చి ఇస్తున్నారని తెలిపా రని గతంలో వ్యాన్ వద్దకువెళ్లి తీసుకునే పరిస్థితి ఉండే దని వివరించారన్నారు. పలువురు మహిళలు గత ప్రభుత్వంలో గ్యాస్ ధరలు పెంచారని కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంపై ఆనందంగా ఉంద న్నారు. తల్లికి వందనం పథకం ద్వారా బిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వం ఆసరగా నిలిచిందని అందుకు మంత్రి లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు చెప్పారన్నారు. ఇలా ప్రతి పథకం ప్రజలంద రికీ ఉపయోగపడేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు, ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో అమలుచేస్తూ అమరావతి రాజధానిని పునఃనిర్మాణం జరపుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజలందరికీ మరింత మేలు జరి గేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆలపాటి స్పష్టం చేశారు. పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యక ర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు



వార్డు పర్యటనలో పాల్గొన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ నాయకులు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

● సీఐ రమేష్‌బాబు

తెనాలి, మారీసుపేట,జూలై 17 (ఆంధ్రజ్యోతి): హోటల్స్, లాడ్జీల్లో అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని త్రీటౌన్ సీఐ ఎస్ రమేష్‌బాబు లాడ్జి, హోటళ్ల యజమానులను హెచ్చరించారు. గురువారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు లాడ్జి, హోటళ్ల యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూమ్స్ బుక్ చేసుకున్నవారి దగ్గర సరియైన గుర్తింపు కార్డు ఆధార్, ఓటర్ ఐడీ, పాన్‌కార్డు లేక డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, మైనర్లకు (18 సంవత్స రాలు లోపువారికి) పోలీసుల పర్మిషన్ లేనిదే రూమ్స్ ఇవ్వకూడదన్నారు. అన్ని లాడ్జీలు, హోటళ్లలో 5మెగా పిక్సల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవా లన్నారు. అందరూ తప్పనిసరిగా డైలీ రిజిస్టర్‌ను నమోదుచేయాలని, రూమ్స్ బుక్ చేసుకున్నవారి వివరాలను నమోదు చేయాలన్నారు. అనుమానస్పద వ్యక్తులు వచ్చినపుడు వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగ్, పేకాట, వ్యభిచారం నిర్వ హించేవారికి రూమ్స్ ఇవ్వవద్దని అటువంటి వాటికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్‌బాబు హెచ్చరించారు.

తల్లిదండ్రులకు విద్యార్థి అప్పగింత

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): స్కూల్‌కు వెళ్లకుండా ఇంట్లో నుంచి వెళ్లి పోయి ఆటోనగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న విద్యార్థిని రూరల్ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగ్గడిగుంటపాలెం టిడ్కో గృహసముదా యంలో నివాసముండే ఓ కుటుంబానికి చెందిన 10 ఏళ్ల బాలుడు గురువారం ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా ఆటోనగర్‌లో సంచరిస్తున్నాడు. స్కూల్ యూనిఫాం ఉండ టంతో ఆ విద్యార్థిని రూరల్ పోలీసులు సుబ్బారెడ్డి, అరుణ్‌కుమార్‌లు విద్యార్థిని విచారించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి సురక్షితంగా అప్పగించారు. రూరల్ పోలీ సులు స్పందించిన తీరుకు విద్యార్థి తల్లిదం డ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రూరల్ రైటర్ చెంగల రాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెదరావూరుకు చెందిన కంచర్ల జగదీష్ (32) రాడ్ బెండింగ్‌వర్క్, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఎనిమిదేళ్ల కిందట అదే గ్రామానికి చెందిన వెన్నెలతో ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. జగదీష్ గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగేందుకు డబ్బులు తెమ్మని భార్యను మానసికంగా వేధింపులకు గురిచేస్తుండేవాడు. మద్యానికి బానిసై తాగేందుకు డబ్బులు లేకపోవడంతో భార్యను బెదిరించేందుకు ఇంట్లో ఉగ్గికి తాడుతో ఈ నెల 13న ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు తాడును చాకుతో కోసి అతడిని వైద్యం కోసం ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెంగల రాయుడు పేర్కొన్నారు.



వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు కాలువ తీయిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ, ఓఎస్‌డీ ఏసురత్నం తదితరులు

మంత్రి మనోహర్ చొరవతో కాలువ ఏర్పాటు

తెనాలి రూరల్, జూలై17 (ఆంధ్రజ్యోతి): ఆరేళ్లుగా పరిష్కారానికి నోచుకోని రైతుల సమస్య రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతో పరిష్కార మవుతోంది. వైసీపీ ప్రభుత్వం నేలపాడు గ్రామ సమీపంలోని గోలిడొంక వద్ద నవర త్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా పంట పొలాలను నివేశన స్థలాలుగా మార్చి లబ్ధిదారులకు అందించారు. దీంతో సమీప పంట పొలాల్లోని రైతులు సాగు చేసే పంటల్లో అదనపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పంటలు నష్టపోయే పరిస్థితి నెలకొంది. మంత్రి మనోహర్ గ్రామంలో పాదయాత్ర చేసే సమయంలో పలువురు రైతులు ఆయనను కలిసి వారి సమస్యను వివరిం చారు. స్పందించిన మంత్రి రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గురువారం మంత్రి తహసీల్దార్ గోపాలకృష్ణ, ఓఎస్‌డీ ఏసురత్నం, ఇరిగేషన్, మునిసి పల్ అధికారులు రైతులు సమస్య తెలిపిన ప్రాంతానికి వెళ్లి ఎక్స్‌కవేటర్‌ను తెప్పించి రైతుల సమక్షంలోనే కాలువ తీయించి వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు అవసర మైన చర్యలు చేపట్టారు. దీంతో రైతాంగం మంత్రి మనోహర్‌కు, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఓఎస్‌డీ ఏసురత్నం పలువురు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా హనుమాన్ చాలీసా మహాపారాయణ యజ్ఞం

తెనాలి, మారీసుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): అర్ధ చతుర్మాస్య వ్రత దీక్షల్లో భాగంగా అఖండ హనుమాన్ చాలీసా మహాపారాయణ యజ్ఞాన్ని భక్తులు 8వ రోజు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక గంగానమ్మపేటలోని ది తెనాలి కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో శ్రీవిద్యాపీఠం, శ్రీసాలిగ్రామ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుగొండ పీఠాధిపతి శ్రీప్రజ్ఞా నంద సరస్వతి (బాలస్వామి) స్వయం పర్యవేక్షణలో అర్ధ చతుర్మాస్య వ్రత దీక్షలలో భాగంగా నిర్వహిస్తున్న అఖండ హనుమాన్ చాలీసా మహా పారా యణ యజ్ఞంను 8వ రోజు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా స్వామివారికి సుప్రభాత సేవ, అష్టోత్తరం, దివ్య దేశాల స్వరూప 108 సాలి గ్రామాలకు తిరుమంజనం తులసి అర్చన, చంద్రమౌళీశ్వర స్వామివారి ఆరా ధనను నిర్వ హించారు. ఈ సందర్భంగా బాలస్వామి హనుమాన్ చాలీసా పఠన విశేషాలను భక్తులకు తెలియచేశారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ నంబూరు వెంకటకృష్ణ మూర్తి, సెక్రటరీ రావూరి సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ ముద్దాభక్తుని రమ ణయ్య, గోపు రామకృష్ణ, రాజేశ్వరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్న ఉప కమిషనర్ లీలా కుమార్, అర్చకులు.

కాకానిలో వైభవంగా పవిత్రోత్సవాలు

పెదకాకాని, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవ స్థానంలో పవిత్రోత్సవాలు రెండో రోజు గురువారము వైభవంగా నిర్వహిం చారు. పవిత్రోత్సవాల కార్యక్రమంలో ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకు మార్, స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చక పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు, ఉపప్రధాన అర్చకులు, అర్చకస్వాములు, వేద పండితులు, దాతలు తెనాలి వాస్తవ్యులు నేలవెల్లి కోటేశ్వరి, కర్నే శివసందీప్ నాగ శిరీష, రెడ్డి నవీన్‌కుమార్ విజయలక్ష్మి, నేలవెల్లి నాగప్రత్యూష, గ్రామ స్థులు, భక్తులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన గడువు ఈ నెల 31వ తేదీతో పూర్తి కావస్తు న్నందున, ఈ పథకంలో రైతులు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆర్ వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. పంటల సాగు ప్రారంభం కాకపోయినప్పటికి వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి బీమా చేయించుకోవాలని సూచించారు. పంట వివరాలను వెల్లడిస్తే సరిపోతుంద న్నారు. మిరప పంటకు ఎకరానికి రూ. 1800, కంది ఎకరానికి రూ.400, మినుము రూ.400, వరి ఎకరానికి రూ.800 చెల్లిస్తే సరి పోందన్నారు. వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి శాకంబరి అలంకారం



శాకంబరి అలంకారంలో అమ్మవారు

తెనాలి అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రామలిం గేశ్వరపేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని గురువారం శాకంబరి అలంకారం గావిం చారు. ఆషాఢ మాసం పురస్కరించుకుని వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వడ్లమూడి రాఘ వేంద్ర వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ శాకంబరి పూజలు ఆషాఢ మాసంలో జరుగుతాయన్నారు. ఈవో హరిప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

రేపు విజయలక్ష్మి స్మారక అవార్డు ప్రదానోత్సవం

తెనాలి అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత దివంగత వ్యాయామ ఉపాధ్యా యుడు మొవ్వా విజయలక్ష్మి స్మారక అవార్డు ప్రదానోత్సవం శనివారం జరుగుతుం దని స్మారక సేవా సమితి వ్యవస్థాపకుడు మొవ్వా సత్యనారాయణ గురువారం తెలి పారు. కవిరాజా పార్కులో గురువారం అవార్డు ప్రదానోత్సవ బ్రోచర్ ఆవిష్కరిం చారు. 2018నుంచి సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు ఒక ప్రముఖునికి స్మారక అవార్డు ప్రదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది 60మంది విద్యార్థులకు రూ.3లక్షలు నగదు పంపిణీ చేయడంతో పాటు స్మారక అవార్డును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాపకు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించే అవార్డు ప్రదానోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. బ్రోచర్ ఆవిష్కరణలో రామ్మూర్తి, రామకృష్ణ, శరత్, కోటిరెడ్డి, పాల్గొన్నారు.

20న రచయితలు బైరాగి, నటరాజన్‌ల శత జయంతి సభ

తెనాలి అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయితలు ఆలూరి బైరాగి, నటరాజన్ శారదల శత జయంతి సభ ఈ నెల 20న నిర్వహించనున్నట్లు ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి చెప్పారు. సమరయోధుడు వడ్లమూడి గోపాలకృష్ణయ్య, వెంకటలక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సభ కరపత్రా లను గురువారం ఆవిష్కరించారు. పెన్సనర్ల అసోసియేషన్ హాలులో నిర్వహించే సభలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు పెనుగొండ లక్ష్మీనారాయణ, పాపినేని శివశంకర్, వల్లూరి శివప్రసాద్, రచయిత యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, శారద కుమార్తె శారద పాల్గొంటారని తెలిపారు. బైరాగి సాహిత్యంపై రచించిన పత్రాలను సాహిత్యవేత్తలు కందిమళ్ల శివప్రసాద్, కొర్రపాటి ఆదిత్య, పెరిశెట్టి శ్రీనివాసరావు సమర్పిస్తారు. శారద కథా నవల సాహిత్యంపై సాహిత్యవేత్తలు శరత్‌చంద్ర, చెరు కూరి సత్యనారాయణ పత్రాలు సమర్పిస్తారు. తెనాలితో అనుబంధం ఉన్న రచయి తల శత జయంతిని పురస్కరించుకుని వారి సాహిత్యాన్ని భావితరాలకు అందించేం దుకు సభ దోహదపడుతుందని తెలిపారు. చెరుకుమల్లి సింగారావు, హకీంజాని, కిషోర్‌కుమార్, సుబ్బారావు పాల్గొన్నారు.

టీవీ చానల్స్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని వినతి

తెనాలి అర్బన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కేబుల్ ఆపరేటర్లు టీవీ చానల్స్ ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు కోరారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు. సాక్షి, ఎన్-టీవీ, టీవీ-9 ప్రసారాలు రాకుండా స్థానిక ఎంఎస్‌వోలు నిలిపివేశారని, ఎంతోమంది వినియోగదా రులు ఈ చానల్స్ ప్రసారం కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, వైసీపీ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు ప్రజ లకు చేరడంలేదని వెంటనే చానల్స్ ప్రసా రాలు పునరుద్ధరించాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, పలు వురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చండి: మున్సిపల్ కమిషనర్

తెనాలి, మారీసుపేట,జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలకు మెరుగైన పారిశు ధ్యాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు శానిటేషన్ సిబ్బం దిని ఆదేశించారు. గురువారం గాంధీచౌక్‌లో జరుగుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించామన్నారు. అనంతరం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఎ.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల సలహాలు పాటించాలి: మండల వైద్యాధికారి నీహ

కొల్లిపర, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బీపీ, షుగర్ వ్యాధిగ్రస్థులు వైద్యుల సల హాలు, సూచనల మేరకు మందులను వాడుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరు సుగాలీ కాలనీలో వైద్యాధి కారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేసి తగిన సూచనలు, సల హాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎమ్ లలిత, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులు నిబంధనలు పాటించాలి: ఏడీఏ

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఎరువులు పురుగు మందులు వ్యాపారులు వ్యవసాయశాఖ నిబంధనలు పాటించాలని పీటీఎల్ (పెస్టిసైడ్ టెస్టింగ్ ల్యాబ్) సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ తిరుమలాదేవి చెప్పారు. గురువారం తెనాలి పట్టణంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమం దుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయశాఖ సంయు క్తంగా ఆకస్మికంగా పలుషాపులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిరుమాలా దేవి మాట్లాడుతూ పట్టణంలోని జ్యోతి ఫర్టిలైజర్స్, గోపికృష్ణ ఎంటర్ ప్రైజర్స్, సాయి ట్రేడర్స్, మణికంట నందు గురువారం చేసిన తనిఖీల్లో స్టాక్ నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రూ.52.83 లక్షల విలువజేసే 12.5 మెట్రిక్ టన్నులు విత్తనాలను, రూ.8.14ల క్షల విలువజేసే 12.5 మెట్రిక్ టన్నుల పురుగు మందులను,రూ.9.9లక్షల విలువజేసే ఎరువులు, పురుగుమందులు, విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు చెప్పారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్‌రవిబాబు, తెనాలి ఏడీఏ రాజ కుమారి, మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు, గుంటూరు మండల వ్యవసాయాధికారి కిషోర్ పలువురు వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి, మారీసుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శ్రీవెంక టేశ్వర యోగ సేవా కేంద్రం సభ్యులు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురు వారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహా త్మాగాంధీ శాంతి ఆశ్రమంలో ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య 70వ జన్మదినోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదా నం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడపా సంపత్‌రాయుడు, ఆశ్రమ నిర్వాహ కులు వజ్రాల రామలింగాచారి, కోటేశ్వరావు, యోగా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలి: తహసీల్దార్

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ మంచి విద్యనభ్య సించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ ఆకాంక్షించారు. గురువారం మండలంలోని అంగలకుదురులో ముక్తిగిరిజన పాఠశా లలో విద్యార్థులకు రెవెన్యూ బృందం సహకారంతో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కె.వీ గోపాలకృష్ణ, ఏంఈవో లక్ష్మినారాయణలు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, ఇతర విద్యాసామగ్రి అందజేశారు.

దాతల సహకారాన్ని సద్వినియోగించుకోవాలి: హెచ్‌ఎం ధనలక్ష్మి

కొల్లిపర, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియో గించుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయురాలు మునగాల ధనలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహ హస్తాలు ఫౌండేషన్ అందజేసిన పెన్నులు, నోట్ పుస్తకాలను ఉపాధ్యాయులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలక్ష్మివెంకాయమ్మ, బి.నాగూర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే కృషి

● జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూల్ మీరా

తెనాలి రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ అహర్నిశలు పనిచేసే జర్నలిస్టుల సంక్షేమా నికి ఏపీయూడబ్ల్యూజే అనునిత్యం పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూల్‌మీరా చెప్పారు. గురువారం పట్టణంలోని నూకల రామకోటేశ్వరరావు కల్యా ణ మండపంలో తెనాలి నియోజవర్గ స్థాయి ఏపీయూడబ్ల్యూజే సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. నియోవజకవర్గ అధ్యక్షుడు చందు సుబ్బారావు అధ్యక్షతన జరి గిన సభలో జిల్లా అధ్యక్షుడు నాగూల్‌మీరా పాల్గొన్నారు. గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో జర్నలిస్టులకు రాయితీతో వైద్యం అందేలా హెల్త్ కార్డులను అందించారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్, పిల్లలకు కార్పొరేట్ స్కూల్‌లో ఉచిత విద్య, నివేశన స్థలాలు వంటి వాటికై యూనియన్ దృష్టిపెట్టనుందని వివరించారు. కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి రాంబాబు, కోశాధికారి ఫణీంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పర సుధాకర్, సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ, రాష్ట్ర నాయకుడు భక్తవత్సలం, ఐజేయూ నాయకులు మార్కండేయులు, సునీల్‌సందీప్, తెనాలి నియోజవర్గ కార్య దర్శి ఎం.గోపిచంద్, కోశాధికారి దీపాల తారకసాయినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దుల సాయినాథ్ పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు రొట్టెల పంపిణీ

తెనాలి, మారీసుపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చెంచుపేట జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు కొండలు మిత్రమండలి సభ్యులు రొట్టెల పంపిణీ చేశారు. గురువారం టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి జన్మదినం సంద ర్భంగా కొండలు మిత్రమండలి అధ్యక్షుడు కటకంశెట్టి ఏడుకొండలు ఆధ్వ ర్యంలో వైద్యశాలలోని రోగులకు రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయసాగర్, నాగేశ్వరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.